# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత : కరీంనగర్ సీపీ గౌష్ ఆలం



2లో


కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావర ణంలో నిర్వహిం చేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పటిష్ట చర్యలు చేపట్టింది. శనివారం కమిషనరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పోలీసు అధికారులందరితో సమీక్షా సమావేశం నిర్వహించి, భద్రతా ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 7 డిసెంబర్ 2025 | 16 పేజీలు


# ప్రలోభాల పండుగ

## ఎన్నికల దావత్ షురూ !

## గెలుపు లక్ష్యంగా ఆశావహుల ఆఫర్..

## మద్యం, డబ్బు పంచే ఏర్పాట్లలో అభ్యర్థులు

2లో

ప్రభాతవార్త కోనారావుపేట : గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి గ్రామానికి ప్రథమ పౌరుడు ఉండాలనే ఉద్దేశంతో రాజ్యాంగం 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఓటు హక్కు కల్పించింది. తమ ఓటు ద్వారా గ్రామాభివృద్ధికి సహకరించే వారిని సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఓటు హక్కును కల్పించింది. కానీ నేడు సర్పంచ్ పదవికి బేరాలు వడుస్తున్నాయి. వేలం పాటలు నడుస్తున్నాయి. గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఓటర్లను ఆకర్షిం చడానికి పలు రకాల దావత్లను, ఆఫర్లను ఎరవేసి ఓట్లు దండుకుంటున్నారు.

# నోటు కే ఓటు..?

## సర్పంచ్ ఎన్నికల్లో ఓటరు డిమాండ్

## నగదుతో పాటు మందు ఇవ్వాల్సిందే

## ఖర్చు అంచనాలతో సర్పంచ్, వార్డు అభ్యర్థుల ఆందోళన

2లో




కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో ఎవరు నిలిస్తే మాకేంటి..? నోటిచ్చిన వాళ్లకే ఓటేస్తామని ఓటర్లు బహి రంగంగా చెబుతున్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత తమ సమస్యలను పట్టించుకోకపోవడం, ప్రజలకు అందుబాటులో లేకుండా పోవడంతోనే ఓటర్లు ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. కేవలం ఎన్నికల సమయంలోనే ఓటర్లు గుర్తుకొచ్చే నాయకులకు, ఈ విధంగానని బుద్ధి చెప్పాలనే ఉద్దేశంతోనే నోటు కే ఓటు అనే విధానంతో ఓటర్లు భీష్మించుకుకూర్చున్నారు.

# పంచాయితీ ఎన్నికల్లో ఈటల ప్రచార హోరు.. అభ్యర్థుల్లో హుషారు..


## అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్న గ్రామ సభలు..

## మీ నీడన నేనుంటా.. ఎంపి ఈటల



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: రాజకీయాలలో నాకు భిక్ష పెట్టిన కమలాపూర్, హుజురాబాద్ గడ్డ.. నా అడ్డ.. 2004 నుండి 2021వరకు ఏడు సార్లు నన్ను శాసనసభ్యునిగా, మంత్రిగా ఆశీర్వదించిన నాటి కమలాపూర్, నేటి హుజురాబాద్ అసెంబ్లీ స్థానంలోని

2లో




## కుల సంఘాల పెద్దలు...

# చెక్కులతో తస్మాత్ జాగ్రత్త...

చెక్కులపై ఇతరులతో సంతకాలు

సర్పంచ్ ఎన్నికలలో విచిత్రాలు

సంఘ భవనాలు నిర్మిస్తామని హామీల వర్షం

2లో

# పంచాయితీ ఎన్నికల్లో ఈటల ప్రచార హోరు.. అభ్యర్థుల్లో హుషారు..

## అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్న గ్రామ సభలు..

## మీ నీడన నేనుంటా.. ఎంపి ఈటల



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రాజకీయాలలో నాకు భిక్ష పెట్టిన కమలాపూర్, హుజురాబాద్ గడ్డ.. నా అడ్డ.. 2004 నుండి 2021వరకు ఏడు సార్లు నన్ను శాసనసభ్యునిగా, మంత్రిగా ఆశీర్వదించిన నాటి కమలాపూర్, నేటి హుజురాబాద్ అసెంబ్లీ స్థానంలోని ప్రజలకు జన్మ జన్మలకు ఋణపడి ఉంటా.. నేడు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ మొదలుకుని జిల్లా పరిషత్ చైర్మన్ వరకు ప్రతి స్థానంలో నాకు అండగా నిలిచిన నాయకులను, కార్యకర్తలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటా.. అన్నింటా విజయం సాధిస్తా అంటూ రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ శనివారం హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో జరుగుతున్న మొదటి దశ గ్రామపంచాయితీ ఎన్నికల్లో అభ్యర్థుల విజయం కోసం ఉదయం నుండి సాయంత్రం వరకు మండలంలోని కమలాపూర్ మేజర్ గ్రావ ఎపంచాయితీ మొదలుకుని గుండేడు, వంగపల్లి, కన్నూర్, శనిగరం గ్రామపంచాయితీలలో ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించడంతో ఈటల బలపర్చిన అభ్యర్థుల్లో హుషారు.. ఏరులై పారుతుంది. కమలాపూర్ మండల కేంద్రంలో వాడ వాడలో కాలినడకన నడుచుకుంటూ ఇంటింటికి ఓట్లను అభ్యర్థిస్తుండడంతో అడుగడుగున గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. కమలాపూర్ బండపై మాట్లాడుతూ ఈటల రాజేందర్ అనే నేను ఈ ఊరి బిడ్డను, ఈ మట్టిలో పుట్టిన బిడ్డను రెండేళ్ల తర్వాత తిరిగి మీ ముందుకు వచ్చిన, మీలో ప్రజాసేవ చేసుకునే వార్డు సభ్యులను, గ్రామ సర్పంచులను, నీతి మంతులను ఊరికి ఉపకారం చేసే వారిని ఎన్నుకోమ్మని, మిములం దరిని అభ్యర్థిస్తున్న.. సర్పంచ్‌గా నిలబడ్డ మన అభ్యర్థులు.. లిక్కర్ వ్యాపా రం.. భూముల రియలేస్టేట్ వ్యాపారం చేసేవారు కాదు. ఆపద వచ్చింది అంటే అర్ధరాత్రి కో అంటే కో అనే బిడ్డలు. మన కమలాపూర్ నేతలు. ప్రజలను ధర్మాన్ని శ్రమను నమ్ముకున్నోడు.. ఎమ్మెల్యే, ఎంపి ఎవరున్న రేషన్ కార్డు, పెన్షన్ కావాలన్న స్థానికంగా ఎమ్మార్వో, ఎంపిడివో, పోలీస్ స్టేషన్‌లో ఎక్కడ అవసరం ఉన్న అందుబాటులో ఉండే మన వార్డు సభ్యులు, మన సర్పంచులు మీకు సేవకులని ఈటల రాజేందర్ ప్రజలకు విన్నవిం చారు. మొన్న జరిగిన ఎన్నికల్లో మన ఊరికి వచ్చి.. కొందరు డ్రామా చేసారు. చచ్చిపోతామని బెదిరింపులకు గురిచేసి కొంగు పట్టి ఓట్లు అడిగితే.. అయ్యో పాపం ఎక్కడ సచ్చిపోతాడోనన్న.. బీతిల్లిపోయిన జనం మనసు కరిగిపోయి ఓట్లు వేస్తే.. ఇప్పుడు ఐదేళ్లు ఎడవల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈటల రాజేందర్ గత అసెంబ్లీ ఎన్నికలు ఉదహరిస్తు తీవ్రంగా దుయ్యబట్టారు. అనాటి ఆ బెదిరింపులు ఒక డ్రామా అని తేలిపోయిందని, అనాడు ఈటల జమున చెప్పినప్పుడు ప్రజలకు అర్థం కాలేదు.. రెండేళ్లుగా నియోజకవర్గంలో ఏం జరుగుతుందో.. ఒక్కసారి మీ అంతర్మాతను అడగండి అంటూ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. 25ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఎర్ర చీమ కూడా అన్యాయం చేయలేదని నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది ఈ కమలాపూర్ గడ్డ అని, మీ ఓట్లేసి గెలిపించినందుకు గర్వంగా మా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అని చెప్పుకునేలా చేసిన వ్యక్తిని నేనని ఈటల ఆన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి నాలుగు లైన్ల రోడ్డు వందల కిలోమీటర్లు, ప్రభుత్వ విద్య సంస్థలు, ప్రభుత్వ దావాఖానాలు, అన్ని మీ ఆశిస్సులతో నేను కట్టించనవేనని ఈటల రాజేందర్ గుర్తు చేసారు. హుజురాబాద్‌ను డల్లాస్ చేస్తా.. కేసిఆర్ తాతతో వందల కోట్లు తెస్తానని చెపుతూ ఓట్లడిగిన వారు ఈ రోజు కనుమరుగైపోయారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయిందని, గతంలో సర్పంచ్‌లుగా చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు ఈ రోజు వరకు చెల్లించలేదని, గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి అంత కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతో మాత్రమే జరుగుతుందని ఈటల రాజేందర్ తేల్చిచెప్పారు. గ్రామాలలో పెరిగే చెట్లు, పారే మురుగు కాల్వలు వేసే సీసి రోడ్లు కడుతున్న గ్రామపంచాయితీ, అంగన్వాడీ భవనాలు హాస్పిటల్ భవనాలు కట్టిన రైతు వేదికలు, స్మశాన వాటికలు, తడిచెత్త, పొడిచెత్త షెడ్లు, చౌరస్తాలో పెట్టిన ఐమాక్స్ లైట్లు అన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతో చేసినవేనని, డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం కేంద్ర ప్రభుత్వ నిధులతో కడుతున్నామన్నారు. రాష్ట్రంలో సొమ్ము ఒకడిది.. సోకు ఒకడిది అన్న విధంగా కాంగ్రెస్ పాలన మారిపోయిందని, గ్రామ పంచాయితీ సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పైసలు లేవని, రెండేళ్లుగా గ్రామాలు వల్లకాడులు అయ్యాయని ఈటల రాజేందర్ అవేదన వ్యక్తం చేసారు. హస్పిటల్ సమస్యలు, పిల్లల బడిఫీజుల గురించి మాట్లాడే నాయకుడు కరువయ్యాడని ఆయన అన్నారు. 2004 నుండి 2025 ఇప్పటి వరకు నియోజకవర్గంలో పేదలకు ఏ అవసరం పడ్డ ఏ పని అయిన నేనే చేసిపెడుతున్నానని ఎంపి ఈటల వెల్లడించారు. కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామపంచాయితీలలో మన అభ్యర్థులను గెలిపించి మళ్లి పాత రోజులు పూర్వ వైభవాన్ని తీసుకురావాలని ఆయన గ్రామాలలో ప్రజలకు విజ్ఞప్తి చేసారు. పెన్షన్, రేషన్‌కార్డులు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఏం కావాలన్న మేమే ఇప్పిస్తామని, సీసీ రోడ్లు, లైట్లు మురుగు కాల్వలు కేంద్ర నిధులతో నిర్మిస్తామన్నారు. ఎవరైన ఓట్ల కోసం వచ్చి ఇక ఎడిస్తే కనకరించకండి.. మళ్లి మోసపోకండి అంటూ ఆయన మండలంలోని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. ప్రజలకు సేవ చేసే, అందుబాటులో ఉండే తాను బలపర్చిన అభ్యర్థులను అత్యంత మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి ఈటల రాజేందర్ ప్రజలను చేతులెత్తి అభివాదం చేసి విజ్ఞప్తి చేసారు.

# ఎన్నికల దావత్ షురూ !

## గెలుపు లక్ష్యంగా ఆశావహుల ఆఫర్..

## మద్యం, డబ్బు పంచే ఏర్పాట్లలో అభ్యర్థులు

**ప్రభాతవార్త కోనారావుపేట :** గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి గ్రామానికి ప్రథమ పౌరుడు ఉండాలనే ఉద్దేశంతో రాజ్యాంగం 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఓటు హక్కు కల్పించింది. తమ ఓటు ద్వారా గ్రామాభివృద్ధికి సహకరించే వారిని సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఓటు హక్కును కల్పించింది. కానీ నేడు సర్పంచ్ పదవికి బేరాలు వడుస్తున్నాయి. వేలం పాటలు నడుస్తున్నాయి. గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఓటర్లను ఆకర్షించడానికి పలు రకాల దావత్లను, ఆఫర్లను ఎరవేసి ఓట్లు దండుకుంటున్నారు.

### ఎన్నికలు అంటేనే సుక్క. ముక్క..

ఎన్నికలు అంటే సుక్క ముక్క అనే ట్రెండ్ కొనసాగుతుంది. ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాల్లో కుల పెద్దలు నలుగురిని ప్రభావితం చేసే కార్యకర్తలను మద్యంతో దావతులు చేశారు. మాంసం, డబ్బు, మధ్యల పంచడానికి గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్నారు. ప్రతిరోజు గ్రామాల్లో ఎన్నికల్లో విజయం సాధించాలని తాపత్రయంతో 10, 20 మందికి ఒక్కొక్క టీం తయారుచేసి దావతులు ఇస్తున్నారు. మద్యం, మాంసం ఆశచూపి ఓటర్లను ఆకర్షింప చేసుకుంటున్నారు..

### కుల సంఘాలకు ఆఫర్లు...

ఆశావహులు తమ గెలుపు కోసం ఏ చిన్న అవకాశాన్ని వదులుకోవడం లేదు. ఆయా రాజకీయ.పార్టీల్లోనూ ఆశావాహులు కుల సంఘాల ఆధారంగా చేసుకుని ప్రయత్నాలు మొదలు పెట్టారు. కులంలో ఉన్న ఓట్ల ఆధారంగా మాంసం, డబ్బు, మద్యం పంచే ఏర్పాట్లను చేస్తున్నారు. ఎన్నికలల్లో సర్పంచ్ నన్ను గెలిపిస్తే. సంఘానికి అది చేస్తా ఇది చేస్తానని రకరకాల ఆఫర్లు ఇస్తున్నారు.

### ఆరు రోజులు దావత్లు..

పంచాయతీ ఎన్నికలు పూర్తి కావడానికి 5 రోజులు గడువుంది. ఈ 5 రోజులు ఓటర్లను మభ్యపెట్టి దాపతులు ఇస్తే మనమే గెలుస్తామని గల్లీకొకరిని ఇన్చార్జిలను నియమించుకున్నారు. తమ్మ నువ్వు ఈ గల్లీ చూసుకో, తమ్మి నువ్వు ఈ గల్లీ చూసుకో అని గల్లీకి ఒకరిని నియమించుకున్నారు గ్రామము లో ఎన్నికల ఫుల్ జోష్ కనిపిస్తుంది 5రోజు దాటితే కానీ ఎవరి ఎత్తుగడ పనిచేస్తుందో వేచి చూడాల్సిందే

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ..

**మానకొండూర్,ప్రభాతవార్త :**

హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు మానకొండూరు మండల కేంద్రంలోని ఎం జె పి బాలికలు లో పదవ తరగతి, ఇంటర్ చదువుతున్న 94 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి. లావణ్య చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పరీక్ష ఫలితాలలో మంచి ఫలితాలు తీసుకురావాలని, తల్లిదండ్రులకు విద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మాతృమూర్తి పేరున మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి విద్యార్థులకు సేవా కార్యక్రమం పట్ల అభినందించారు. ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లలో చదివే 10,000 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము రిటైర్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు..



## కుల సంఘాల పెద్దలు...

# చెక్కులతో తస్మాత్ జాగ్రత్త...

## చెక్కులపై ఇతరులతో సంతకాలు

## సర్పంచ్ ఎన్నికలలో విచిత్రాలు

## సంఘ భవనాలు నిర్మిస్తామని హామీల వర్షం

**చొప్పదండి ప్రభాతవార్త,** మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలలో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి పోటీ చేసే సర్పంచ్ వార్డు మెంబర్ అభ్యర్థులు కుల సంఘాలను ప్రసన్నం చేసుకునేందుకు కొందరు నగదు రూపాయల ఒప్పందం కుదుర్చుకుంటే మరికొందరు నగదు కాకుండా చెక్కులను సంఘ పెద్దల వద్ద ఉంచుతామని హామీల వర్షం కురిపించి ఓటర్ మహాశయులను ప్రసన్న చేసుకోవడంతో పాటు కుల పెద్దలను కాక పడుతున్నారు ఇక ఇక్కడ చిత్రం ఏమిటంటే అభ్యర్థి బ్యాంకు చెక్కు ఇవ్వడంతో పాటు దానిపైన సంతకం మాత్రం అభ్యర్థి కాకుండా ఇతరులతో సంతకాలు పెట్టిస్తూ కుల సంఘాల పెద్దలకు అందజేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. కుల పెద్దలు జాగ్రత్తగా ఉండాలని సంబంధిత గ్రామాల పెద్దలు కోరుతున్నారు ఇంటింటికి తిరిగి ప్రచారం చేసుకునే బదులు కుల సామాజిక పెద్దలతో ఒప్పందాలను కుదుర్చుకుంటే గెలుపు సులభతరం అవుతుందని అభ్యర్థులు ఒప్పందాలను చేసుకుంటున్నట్టు పలు ఆరోపణలు గుప్పు మంటున్నాయి. కొందరు అభ్యర్థులు కుల సంఘాల భవనాలను నిర్మిస్తామని గెలిచిన తర్వాత లేదంటే ఆ కులాలకు టెంటు సామాగ్రిని అందిస్తామని ఇతర సదుపాయాలను చేస్తామని హామీల వర్షాన్ని అభ్యర్థులు కురిపిస్తున్నారు సర్పంచ్ వార్డు సభ్యులు అందరూ పోటీదారులు హామీలను గుప్పించడంతో ఓటర్ మహాశయులు ఎవరికి ఓటేయాలని సంకట స్థితి నెలకొంది డబ్బున్న వారికి ఓటు వేయడమా లేక అభివృద్ధి చేసే వారికి ఓటు వేయడమా అనేది ఓటర్ విజ్ఞతకే వదిలి పెట్టాల్సిన పరిస్థితి ఉంది ఏది ఏమైనా కుల పెద్దలు మాత్రం చెక్కుల కాడ చెక్కులు తెచ్చుకోవద్దని పలువురు అభిప్రాయం పడుతున్నారు.


# నోటు కే ఓటు..?

## సర్పంచ్ ఎన్నికల్లో ఓటరు డిమాండ్

## నగదుతో పాటు మందు ఇవ్వాల్సిందే

## ఖర్చు అంచనాలతో సర్పంచ్, వార్డు అభ్యర్థుల ఆందోళన

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో ఎవరు నిలిస్తే మాకేంటి..? నోటిచ్చిన వాళ్లకే ఓటేస్తామని ఓటర్లు బహిరంగంగా చెబుతున్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత తమ సమస్యలను పట్టించుకోకపోవడం, ప్రజలకు అందుబాటులో లేకుండా పోవడంతోనే ఓటర్లు ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. కేవలం ఎన్నికల సమయంలోనే ఓటర్లు గుర్తుకొచ్చే నాయకులకు, ఈ విధంగానని బుద్ధి చెప్పాలనే ఉద్దేశంతోనే నోటు కే ఓటు అనే విధానంతో ఓటర్లు భీష్మించుకుకూర్చున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ఓటుకు నోటు డిమాండ్లు గత కొన్ని ఎన్నికల నుంచి బాగా పెరిగిపోతున్నాయి. ఎన్నికల్లో గెలిసిన తర్వాత ఏదైనా అవసరం పడి నాయకుల దగ్గరకు పోతే, పనికి పైసల్ ఖర్చు అవుతుందని ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, అందుకే ఓట్ల కోసం వచ్చిన వారి దగ్గర తాము సైతం పైసల్ వసూలు చేయాలని పట్టుదలతో ఉన్నామని ఓటర్లు చెప్పడం గమనహర్హం. జిల్లా లోని కొన్ని గ్రామాల్లో ఓటర్ల మనోగా తంను తెలుసుకునేందుకు ఖిప్రభాతవార్తఖి పలకరించగా ఎన్నికల ప్పుడే నాయకులు మా దగ్గర కు వస్తున్నారని, తర్వాత చూద్దామంటే కనిపిస్తలేరన్నారు. జిల్లా లోని తక్కువ ఓటర్లు ఉన్న గ్రామంలో ముగ్గురు అభ్యర్థులు సర్పంచ్ బరిలో నిలిచారు. అయితే అక్కడ ప్రతి రోజు ఒక అభ్యర్థి చికెన్ పంపిస్తే, మరో అభ్యర్థి చేపలు ఇంకో అభ్యర్థి మాంసం, మందు పంపిస్తున్నారు. నిత్యం ఆ ఊరిలో పండుగా వాతావరణం నెలకొంది.ముఖ్యంగా మేజర్ గ్రామ పంచాయతీల్లో ఓటర్ల ఆశలు, అభ్యర్థులపై ఒత్తిడిని మరింత పెంచుతున్నాయి. ఇంటింటికి మద్యం బాటిళ్లు, నగదు పంపిణీ సర్వ సాధారణంగా మారింది. వీటి కోసం కావాల్సిన వనరుల వేట లో అభ్యర్థులు మునిగిపోయారు. అభివృద్ధి, సేవ, అనుభవం అన్నీ పక్కనపెట్టి, "నోటు ఇస్తేనే ఓటు" అన్న ధోరణి ఎన్నికల వాతావరణాన్ని పూర్తిగా మార్చేస్తోంది. ఏది ఏమైనా అభ్యర్థులను అభివృద్ధిని చూసే కాలం మారిపోయిందని పైసలు ఇచ్చినోళ్లకే ఓటేస్తామని ఓటర్లు బహిరంగంగానే చెప్పడం విశేషం.



# ఈశ్వరాచారి ఆత్మబలిదానం ప్రభుత్వం చేసిన హత్యే

కుటుంబానికి రూ.కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి
బిసి అభ్యర్థి భర్త పట్ల జరిగిన అనాగరిక ఘటన
సభ్య సమాజానికి సిగ్గు చేటు

### బిసి జెఎసి జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉషా డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:
బిసి రిజర్వేషన్లను కోరుతూ హైదరాబాద్‌లో ఈశ్వరా చారి ఆత్మబలిదానం తీవ్రంగా కలచి వేసిందని, ఇది ముమ్మాటికి ఆత్మహత్య కాదని, ప్రభుత్వం చేసిన హత్యేనని బిసి జెఎసి జిల్లా చైర్ పర్సన్ దాసరి ఉషా అన్నారు. ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీ హర్షను కలిసి బిసిల పట్ల జరుగుతున్న సామాజిక దాడులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల నల్గొండ జిల్లా కేంద్రంలో జనరల్ స్థానంలో పోటీకి నామినేషన్ వేసిన బిసి అభ్యర్థి భర్త పట్ల జరిగిన అనాగరిక సంఘటన సభ్య సమాజానికి సిగ్గుచేటన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసి రిజర్వేషన్ల



పేరిట కల్లబొల్లి కబుర్లు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. బిసి బిడ్డలు ప్రాణాలను తీసుకొని బొందలో పడటం కాదని, ఆ పార్టీలనే బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. బిసిలను సంఘటితం చేస్తూ ఒక్కతాటిపైకి తీసుకువచ్చి బిసి రిజర్వేషన్లు సాధిస్తామన్నారు. బిసి బిడ్డలు ఇంటికొకరు ఉద్యమ బాట పట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి జెఎసి వైస్ చైర్మన్ కొండి సతీష్, జిల్లా కన్వీనర్లు సత్యేంద్ర కొమురయ్య, సిరవేని స్వప్న, మిట్టపల్లి శ్రీనివాస్, కలవేని రవి, విశ్వకర్మ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి పట్టణానికి చెందిన చెరుకు రాకేష్ (34) ఉరివేసుకొని శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. రాకేష్ ఉపాధి కోసం గల్ఫ్ కు వెళ్లి ఇటీవల తిరిగి వచ్చాడు. కొద్ది రోజుల నుండి మానసికంగా ఒత్తిడికి గురవుతున్న రాకేష్, తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నూతన కోర్టులతో కక్షిదారులకు సౌలభ్యం

హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మీనారాయణ అలిశెట్టి
సుల్తానాబాద్ లో నూతన అదనపు కోర్టు ప్రారంభం

సుల్తానాబాద్, ప్రభాతవార్త
కక్షిదారుల సౌలభ్యం కోసమే నూతన కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తద్వారా సత్వర న్యాయం అందుతుందని హైకోర్టు న్యాయమూర్తి, పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి లక్ష్మీనారాయణ అలిశెట్టి అన్నారు. సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో నూతనంగా మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ను బుధవారం హైకోర్టు న్యాయమూర్తులు లక్ష్మీనారాయణ అలిశెట్టి, పుల్ల కార్తీక్, జే. శ్రీనివాస రావు లు ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం హైకోర్టు న్యాయమూర్తులు మాట్లాడుతూ కోర్టుల్లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు నూతన కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా నూతన కోర్టులకు జడ్జిలను నియామకం చేస్తున్నట్లు తెలిపారు. కక్షి దారులకు న్యాయ వ్యవస్థ పై నమ్మకం కల్పించేలా న్యాయవాదులు వృత్తిలో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో విశాలమైన స్థలం ఉందని సబ్ కోర్టు, జిల్లా



కోర్టును సుల్తానాబాద్ లో ఏర్పాటు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి హైకోర్టు న్యాయమూర్తులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం న్యాయమూర్తులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా జడ్జి సునీత కుంచాల, అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస రావు, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్, జిల్లా లోని పలు కోర్టుల న్యాయమూర్తులు, రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝ, ఏపీపీ శ్యాం ప్రసాద్ రరావు, ఎజిపి దూడం ఆంజనేయులు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, న్యాయవాదులు భూమయ్య, దివాకర్ రావు, ఆంజనేయులు, బాలకిషన్ ప్రసాద్, శ్రీనివాసరావు, శ్రీరాములు, రవీందర్, సత్యనారాయణ, రమేష్ , సరో త్తమ్ రెడ్డి, శివకృష్ణ, రాజేంద్ర ప్రసాద్, వెంకటేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత సంస్మరణ

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సంతోష్ నగర్‌కు చెందిన నేత్రదాత మూల వెంకట్ రెడ్డి సంస్మరణ సభ ఆయన స్వగృహం వద్ద శనివారం నిర్వహించారు. సదాశయ ఫౌండేషన్ కాలనీ పట్టణ అధ్యక్షుడు అనంత రాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, రాజమహేందర్ రెడ్డి, రెడ్డి సంఘ అధ్యక్షుడు రాం రెడ్డి, మూల విజయ రెడ్డి, బంధువులు మిత్రులు పాల్గొని నేత్రదాతకు నివాళులు అందించారు. నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించివెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు భార్య సూరమ్మ ,కుమారుడు, వేణుగోపాల్ రెడ్డి, కూతురు అల్లుడు నవ్య, భాస్కర్ రెడ్డిలను అభినందిస్తూ వారికి అభినందన పత్రం అందించారు. అనంతరం అవయవ, నేత్రదానాలపై అవగాహన కల్పించారు.

### తల్లిదండ్రులను

## విస్మరిస్తే జైలుకే

జగిత్యాల ఆర్డీవో మధుసూదన్
జగిత్యాల,అర్బన్ ప్రభాతవార్త:



వయోవృద్ధులైన తల్లిదండ్రులను పోషించాల్సిన భాద్యత పిల్లలదేనని విస్మరిస్తే జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల డివిజన్ ఆర్డీవో, వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి. మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వృద్ధుల నిరాధరణ కేసులను విచారించారు. జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామానికి చెందిన గుర్రాల రాజవ్వ, గొల్లపల్లి మండలం మల్లన్నపేట్ కు చెందిన శేకుట గంగన్న, రాయికల్ మండలం అల్లీపూర్ కు చెందిన దాసరి లక్ష్మి బాయి, కొడిమ్యాల మండలం పూడూర్ కు చెందిన బేతెల్లి వసంత ల కొడుకులు, కోడళ్ళు, కూతుర్లను ఆర్డీవో విచారించారు. వయో వృద్ధుల తరపున సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తన వాదనలు వినిపించారు. ఈ విచారణ ల్లో ఏ. వో. రవికాంత్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కౌన్సిలింగ్ అధికారులు పి. హన్మంత్ రెడ్డి, వెల్ ముల ప్రకాష్ రావు, ఎఫ్. ఆర్. వో. కొండయ్య, సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణార్జున, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోకెల్లా భారత రాజ్యాంగం గొప్పది

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
భారత రాజ్యాంగం తోనే దేశంలో సమాన హక్కులు బాధ్యతలు తో పాటు ప్రతి ఒక్కరికి సమాన గౌరవంగా దక్కుతుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి స్థానిక తహశీల్దార్ చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో మాజీమంత్రి జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందన్న పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు జై భీమ్ అంటూ నినాదాలు చేశారు...అంబేద్కర్ విగ్రహం సాక్షిగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి గారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందన్న కాంగ్రెస్ శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు భారతదేశ ప్రజలమైన మేము రాజ్యాంగంను మేము అత్యంత పవిత్రతో గౌరవిస్తామని ఆ మహనీయుని ఆలోచన ప్రతిరూపం అయిన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విధేయత విశ్వాసంతో ఉంటామని రాజ్యాంగం నిర్దేశించిన లౌకిక ప్రజాస్వామిక సౌమ్య వాద విలువలు రక్షించుకోవడానికి ప్రజలందరి సాంఘిక ఆర్థిక రాజకీయ సమానత్వాన్ని సాధించడానికి భావ ప్రకటన విశ్వాస ఆరాధనలో స్వేచ్ఛను కాపాడుకోవడానికి దేశ సమైక్యతను సమగ్రతను స్వతంత్రాన్ని ప్రజల మధ్య సౌభ్రాతృత్వాన్ని గౌరవించుకోవడానికి అంకితం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## నేరాలపై అవగాహన కార్యక్రమం

విశ్వ భారతి హై స్కూల్‌లో నిర్వహణ
గోదావరిఖని, ప్రభాతవార్త:






విశ్వ భారతి హై స్కూల్‌లో శనివారం స్థానిక పోలీసు బృందం విద్యార్థులకు నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించింది. సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, తాగునీటి మందులు, గంజాయి దుర్వినియోగం, అత్యవసర సేవల గురించి వివరించారు.ప్రధాన అతిథిగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కిరణ్ గారు పాల్గొని, పిల్లలకు నేరాల విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని, తప్పు జరిగితే వెంటనే అధికారులకు తెలియజేయాలని స్పష్టంగానే చెప్పారు.పాఠశాల చైర్మన్ బండారపు యాదగిరి గౌడ్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, పోలీసు బృందానికి ధన్యవాదాలు తెలిపారు. హెడ్మాస్టర్ బండారపు తిరుపతి గౌడ్, ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ సహ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నేరాలపై అవగాహన పెరిగినట్లు తెలుస్తోంది.

# బిసిల హక్కులకై అమరుడైన సాయి ఈశ్వర్ చారి మరణంతోనైనా బిసిలు ఏకం కావాలి

టిఆర్పీ, ప్రజాసంఘాల నాయకుల పిలుపు



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** బిసిల 42 శాతం రిజర్వేషన్లకై అసువులు బాసిన అమరుడు సాయి ఈశ్వర్ చారి అంతిమ యాత్ర హైదరాబాద్ జగద్గిరిగుట్టలోని తన నివాసం నుండి అంతిమ యాత్ర ప్రారంభం కాగ పలు బిసి సంఘాలు, టిఆర్పీ, ప్రజాసంఘాల నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆమరహే సాయి ఈశ్వర్ చారి అంటు నినాదాలతో హోరెత్తించారు. ఇకనైనా బిసిలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈశ్వర్ చారి కుటుంబ సభ్యులు, పిల్లల రోదనలు మిన్నంటాయి. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్ గ్రెసియా ప్రకటించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. ఈ అంతిమ యాత్రలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరి శంకర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంఛార్జి ఆకుల హన్మాండ్లు, తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, తెలంగాణ శ్యాం, టిఆర్పీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బాస రమేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల సందీప్ పటేల్, మెట్ పల్లి మండల, పట్టణ అధ్యక్షులు గొర్రె భీమన్న, హైమద్ పాషా నాయకులు దికొండ మురళి తదితరులు పాల్గొన్నారు.

# భూ పరిరక్షణకే వరాహ రూపం

బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ




**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** రాక్షసుల నుండి భూమిని, సర్వసృష్టిని రక్షించడానికే శ్రీమహావిష్ణువు వరాహ రూపం ధరించారని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో జరుగుతున్న ఖశ్రీ విష్ణు మహాపురాణ సప్తాహంఖి రెండవ రోజు శుక్రవారం వైభవంగా జరిగింది. సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ మాధురి దంపతులు, కోశాధికారి రేగుంట రాజారాం విజయ దంపతులు గురు వందనం చేశారు. భూమిని కాపాడడానికే వరాహ అవతారం కాబట్టి భూవరాహస్వామి అని, భూమిపై ధర్మబద్ధంగా యజ్ఞ యాగాదులు కొనసాగేలా చేశారు కాబట్టి యజ్ఞవరాహస్వామి అని స్వామి నామ ఔచిత్యాన్ని మహేశ్వరశర్మ పేర్కొన్నారు. బ్రహ్మ సృష్టిలో భాగంగా మొదట సనక సనందాదులు నలుగురిని తన పుత్రులుగా సృష్టించారని పేర్కొన్నారు. అలాగే వేదాలను ఋషులను ధర్మపాలన కోసం సృష్టి మొత్తాన్ని బ్రహ్మ సృష్టించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మంచాల జగన్, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, నిర్వాహకులు మంచాల రాజలింగం, రాచమడుగు శ్రీనివాసరావు, బోగ శ్రీధర్, చిదురాల నారాయణ, వనపర్తి చంద్రం, వొటారి చిన్న రాజన్న, గంప శివకుమార్, కంటాల రవీందర్, గుండేటి మహర్షి, సూర్యకాంత్, ఎలిమెల్ల రాంనారాయణ, అల్లాడి ప్రవీణ్, ఎనుగందుల శ్రీనివాస్, చక్కరి అశోక్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఈశ్వరాచారి ఆత్మ బలిదానం చాలా బాధాకరం

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల, ప్రభాతవార్త : సాయి ఈశ్వరాచారి ఆత్మ బలిదానం చాలా బాధాకరం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌక్ వద్ద సాయి ఈశ్వర్ గారి చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అతిక్రమణలతో, ఇచ్చిన హామీకి విరుద్ధంగా వ్యవహరించడంతో బాధతో సాయి ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకోవడం ఎంతో దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని, ఇటువంటి సంఘటనలు మరల జరగకూడదని ఎమ్మెల్యే అన్నారు. సాయి ఈశ్వర్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాశిరెడ్డి మోహన్ రెడ్డి, గెల్లే గంగాధర్, రమేష్, పేర్ల సత్యం, బట్టు సునీల్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలకు లోబడి ఎన్నికల విధులు నిర్వర్తించాలి

అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్



**మేడిపల్లి, ప్రభాతవార్త :** ఎన్నికల నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ రాజగౌడ్ పేర్కొన్నారు. మండలంలో ని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పీఓల కు నిర్వహించిన ఎలక్షన్ ట్రైనింగ్ కార్యక్రమాల్లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ట్రైనింగ్‌లో పాల్గొన్న పీఓలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలకమైన సూచనలు, మార్గదర్శకాలు ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో ఎన్నికల నిబంధనలు అనుసరించి నిర్వహించాలనే బాధ్యత పీఓలకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి కె. రాము,జోనల్ ఆఫీసర్ మధుసూద న్ రెడ్డి ఎంపిడివో నీరజ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణానికి చెందిన చింత వెంకటరములు తమ్ముడు డిసిఎంఎస్ చైర్మన్ రాఘవ రెడ్డి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన వెంట నాయకులు జాగిలం భాస్కర్, తిరుమల గంగాధర్, ఏంబేరి నాగభూషణం తదితరున్నారు.




# కనుల పండువగా ఆరట్టు ఉత్సవం

అయ్యప్ప నామస్మరణములతో మార్మోగిన ఆలయాలు





**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి జ్ఞాన సరస్వతి మాత ఆలయంలో గల శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తులను పట్టణంలోని మహాదేవ స్వామి ఆలయానికి తీసుకువచ్చి ఆరట్టు ఉత్సవాన్ని కనుల పండుగ నిర్వహించారు. స్థానిక శ్రీ మహాదేవ స్వామి దేవాలయంలో ఉన్న కోనేరులో అయ్యప్ప ఉత్సవమూర్తికి శ్రీ పాలెపురాంశర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు, మంగళ స్నానాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి ఉత్సవమూర్తి రథోత్సవ శోభయాత్ర పట్టణ పురవీధుల్లో గుండా అయ్యప్ప దేవాలయం వరకు మాతల మంగళ హారతులతో, దీక్షా స్వాముల పేట తుళ్ళి ఆటలతో కొనసాగింది. ఈ వేడుకల్లో పాల్గొన్న స్వాములు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ ..ఈనెల 13వ తేదీ శనివారం ఉత్తర నక్షత్ర వేడుకలు అయ్యప్ప గిరి ప్రదక్షిణ పెద్ద సంఖ్యలో అయ్యప్ప దీక్షపరులు భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ నిర్వాహకులు, అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు

# ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పుష్పమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహానుభావుడన్నారు. అణగారిన వర్గాలకు, పేదలకు, బలహీన వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు రావాలంటే సమాజం ఎలా ముందుకు సాగాలన్న దానిపై అద్భుత దారిని చూపిన దార్శనికుడని, తెలంగాణలోని ప్రతి పల్లె, ప్రతి పట్టణంలో అంబేద్కర్ ఆలోచనలు, ఆయన చూపిన మార్గం యువతలో స్ఫూర్తిని నింపడం మనందరి బాధ్యతన్నారు. అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులతో పాటు పలు పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల మాల మాదిగ సంఘాల కోరుట్ల అధ్యక్షులు పొట్ట లక్ష్మణ్ , రాజేష్, సీనియర్ నాయకులు ఉయ్యాలా నర్సయ్య,పొట్ట సురేందర్, శోభన్, ఉయ్యాలా శేఖర్,పొట్ట ప్రేమ్ కుమార్ ,పొట్ట రఘు, భూపెల్లి నాగేష్ , తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా వర్తింపజేయాలి

జర్నలిస్టుల న్యాయమైన ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలి

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్

### ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, దాని అనుబంధంగా పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ సంస్థల విధానాల వల్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగానికి ప్రమాదం నెలకొందని, దాని ఫలితంగా దేశంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు, దళితులు గిరిజనులపై దాడులు జరుగుతున్నాయ అన్నారు. అంబేద్కర్ రచింరచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని వారు దళిత గిరిజన జర్నలిస్టులకు పిలుపునిచ్చారు.

భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి, దళిత గిరిజన, బడుగు బలహీనవర్గాల ఆరాధ్యుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణ ఎస్సీ ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరేల్లి మల్లేష్, మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దానికి అనుబంధంగా ఉన్న ఆర్ఎస్ఎస్ సంస్థలు అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రమాదాన్ని తలపెడుతున్నాయని తెలిపారు. ఫలితంగా దేశంలో దళితులు, గిరిజనులు మైనార్టీలు, బలుగు బలహీన వర్గాల ప్రజలపై ఆయా రాష్ట్రాలలో దాడులు అవమానాలు అనిచివేతలు జరుగుతున్నాయని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా ఎస్సీ, ఎస్టీ ,బీసీల హక్కులు రిజర్వేషన్లను హరించి వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులు మిగతా బడుగు బలహీన వర్గాల మైనార్టీల



ప్రజలను అంబేద్కర్ స్ఫూర్తితో తమ వార్త కథనాల ద్వారా చైతన్యవంతం చేయాలని చెప్పారు. ఫలితంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ,అసెంబ్లీ ఎన్నికల ముందు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి సంక్షేమానికి కృషి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విజయోత్సవ సభలు నిర్వహిస్తున్న ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నివారించేందుకు రక్షణ చట్టం, ప్రమాదానికి గురవుతున్న అనారోగ్య బారిన పడుతున్న జర్నలిస్టులకు ప్రమాద బీమా, జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో రాయితీ, జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అదేవిధంగా గత రెండు సంవత్సరాలుగా జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాబోవు రోజుల్లో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దళిత గిరిజన జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్, మొల్మూరి కమల్, బహుజన నాయకులు, బిసి సంఘం నాయకులు భాస్కర్, లయన్స్ క్లబ్ నాయకులు కంకటి శ్రీనివాస్, కొంకటి లింగమూర్తి, బొద్దుపల్లి రామ్మూర్తి, కల్లెపల్లి రవి పాల్గొన్నారు.

---

## పీజీ కళాశాలలో సెమినార్

గోదావరి ఖని, ప్రభాత వార్త:

యూనివర్సిటీ పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో "కుటుంబం మరియు సమాజాభివృద్ధిలో విద్యార్థినుల పాత్ర" అనే అంశంపై సెమినార్ ఘనంగా నిర్వహించబడింది. మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులు సమాజంలో సామాన్య మగవారితో సమానం గా పనిచేస్తున్నారని, వారికి ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇనగల మనోహర్ విద్యార్థులు అందిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచిస్తూ విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతిరెడ్డి, అధ్యాపకులు శ్యాం ప్రసాద్, జ్యోతి, డాక్టర్ సుధా, డాక్టర్ అంబిక, డాక్టర్ రఘుపతి, రమ్య, రవీందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై ప్రసాద్, ఎంబీఏ ఎంసీఏ, ఏం కం ,విద్యార్థులు పాల్గొన్నారు. సెమినార్ అనంతరం ముఖ్య అతిథులు, అధ్యాపకులు,



విద్యార్థులు కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఇటీవల వేసవి సమావేశంలో జరిగిన మరో కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాణ కారుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇనగల మనోహర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అంబేద్కర్ గారి స్వాతంత్ర్య సమర కార్యక్రమాల్లో చేసిన సేవల ఎంతో గొప్పదని, ప్రతి విద్యార్థి ఆయన జీవితాలని ఆదర్శం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేర్పు పొందిన ప్రతీ ఒక్కరూ స్పందిస్తూ, సమాజంలో విద్యార్థుల బాధ్యతలను మరింత బలపరిచే ప్రయాణంలో కొనసాగాలని సంకల్పించారు.

---

# అంబేద్కర్ పోరాటం ప్రతి తరం గుర్తుంచుకోవాలి

ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్

ఓసిపి 1లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బిఆర్ఎస్ చేసిన పోరాటం ప్రతితరం గుర్తుంచుకోవాలని ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అన్నారు. సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతినని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి గడ్డం తిరుపతి యాదవ్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జ్ఞానం, ఆయుధం, సమానత్వం, న్యాయం, స్వాభిమానానికి ప్రతిగా నిలిచారని, స్వాతంత్ర సమరయో ధుడుగా, రాజ్యాంగ నిర్మాతగా, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుప డ్డారని కొనియాడుతూ, వారి సేవలను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు బొంకూరి మోహన్, బ్కెరి రమేష్, కిషన్, అజయ్ కుమార్, క్రాంతికుమార్, కార్మిక నాయకులు కొలిపాక సారయ్య, ఎం.ప్రభాకర్ రెడ్డి, నరేష్ కుమార్, టి.ప్రవీణ్ రెడ్డి, మామిడి సాంబయ్య, వెంకట్రాజం, ఊదరి ఓదయ్య, ఎలిగేటి ఆనందం, రాజకొమురయ్య, అమృతరావు, రెడ్డి భాస్కర్, మేకల చంద్రమోళి, సదానందం, లక్ష్మణచారీ, కాంటేవాడ బుగ్గాజి, రాములు, శ్రీనివాస్ తదితరులున్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

చందుర్తి,డిసెంబర్ 06: ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి దశలో ఎన్నికలు నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన వసతులను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం పరిశీలించారు. మండలంలో మల్యాల గ్రామంలోని హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వసతులు పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. హైస్కూల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతుండగా నాణ్యత, మెనూను తనిఖీ చేశారు. అయన వెంట చందుర్తి ఎంపీడీవో రాధ, ఎంపీఓ ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల్లో విభేదాలు సృష్టించవద్దు

-ప్రశాంతత ఎన్నికలకు సహకరించాలి

-చందుర్తి ఎస్సై రమేష్

చందుర్తి ప్రభాతవార్త

ఎన్నికల్లో విభేదాలు సృష్టించకుండా, శాంతియుత వాతావరణం లో



పంచాయతీ ఎన్నికలు జరిగేలా సహకరించాలని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు, చందుర్తి మండలంలో సనుగుల, దేవుని తండా గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై శనివారం గ్రామస్తులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ప్రశాంతత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు జరిగేందుకు గ్రామస్తులందరూ సహకరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో పార్టీలను కించపరిచే విధంగా పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు, మద్యం,డబ్బు పంపిణీ పై నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రలోభాలకు లొంగకుండా నచ్చిన వారికి ఓటు వేయాలన్నారు, గ్రామాల్లో విభేదాలు సృష్టించవద్దన్నారు, ఎన్నికలవేళ గ్రామాల్లో ఏమైనా అల్లర్లు, ఘర్షణలు జరుగుతే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎన్నికల నియమావళి అటిష్టంగా అమల ఎందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన.. వినతిపత్రం అందజేత

సుల్తానాబాద్, ప్రభాతవార్త



మండలంలోని తొగ్రాయి గ్రామ సర్పంచ్ రిజర్వేషన్ బీసీ మహిళ కాగా అదే గ్రామానికి చెందిన చిలుక స్రవంతి ఎస్సీ కులానికి చెందిందని గతంలో ఆమె ఎస్సీ మహిళా రిజర్వేషన్ కావడంతో సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోయిందని మళ్లీ ఇప్పుడు బిసి సి సర్టిఫికెట్ తెచ్చుకొని సర్పంచ్ గా పోటీ చేస్తుందని అట్టి సర్టిఫికెట్ ని రద్దు చేయాలని సర్పంచ్ అభ్యర్థులు గుండ తిరుమల, ఊటుకూరి భూలక్ష్మి, ఉటుకూరి తిరుమల, గ్రామానికి చెందిన కొందరు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని నిరసన తెలిపి తాసిల్దార్ సిరిపురం గిరికి వినతిపత్రం అందజేశారు. తాసిల్దార్ ను వివరణ కోరగా నిబంధనల ప్రకారమే బీసీ సీ సర్టిఫికెట్ అందజేశామని, ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గి విధులు నిర్వహించమని, స్రవంతి ఎస్సీ కులం నుండి బీసీసీలోకి మారుతానని తను స్వయంగా అఫిడవిట్ తో సహ దరఖాస్తు చేసుకుందని పూర్తిగా విచారణ చేసిన అనంతరం నిబంధనల ప్రకారమే సర్టిఫికెట్ ఇచ్చామన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాలకు భారతదేశంలో రాజ్యాంగం ద్వారా రక్షణ కల్పించిన మహనీయుడు,బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ పార్క్ లో అంబేద్కర్ విగ్రహానికి శనివారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పుష్పమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని భారత ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహాను భావుడని,అణగారిన వర్గాలకు, పేదలకు, బలహీన వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు రావాలంటే సమాజం ఎలా ముందుకు సాగాలన్న దానిపై అద్భుత దారిని చూపిన దార్శనికుడని కొనియాడారు. తెలంగాణ లోని ప్రతి పల్లె, ప్రతి పట్టణంలో అంబేద్కర్ ఆలోచనలు,ఆయన చూపిన మార్గం ద్వారా, యువతలో స్ఫూర్తిని నింపడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. న్యాయం-సమానత్వం-స్వేచ్ఛ – సోదరభావం అంబేద్కర్ ప్రమాణించిన ఈ విలువలు నేటికీ మార్గదర్శమని,అలాగే అంబేద్కర్ సిద్ధాంతాలే సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి అని,పేదల కోసం పల్లె ప్రజల కోసం విద్యావంతమైన సమాజం కోసం తాము కూడా ప్రతి రోజు కట్టుబడి పనిచేస్తామని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మగ్గిడి వెంకట నర్సయ్య, నాయకులు అంగడి పురుషోత్తం,గజం రవి,ప్రతాప్ రెడ్డి, రాంరెడ్డి, బర్ల అర్జున్, భీమనాతి సత్యనారాయణ, పిప్పెర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వెల్లుల్ల విద్యార్థులు

### మెట్ పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి బ్యాట్మింటన్ పోటీలకు జగిత్యాల జిల్లా, మెటుపల్లి మండలం లోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బబ్బిలి అక్షయ్, మాలెపు రిషిక లు ఎంపికైనట్లు పాటశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి శనివారం తెలిపారు.69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్17 బాడ్మింటన్ సెలెక్షన్స్ శుక్రవారం మంథని జే ఎన్ టీయూ కాలేజ్ ఇండోర్ స్టేడియంలో జరుగగా.. జగిత్యాల జిల్లా నుండి పాల్గొన్న వెల్లుల్ల విద్యార్థులు బబ్బిలి అక్షయ్ (బాలుర) ,మాలేపు రిషిక (బాలికల) విభాగం లో పాల్గొని, అద్భుత ప్రదర్శన గావించి, రాష్ట్ర స్థాయికి ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులను వివిధ క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో రాణించే విధంగా శిక్షణ ఇస్తున్న పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు కొమురయ్యను అభినందిస్తు..శాలువాతో సత్కరించారు.

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు.

### మెట్పల్లి అర్బన్, ప్రభాత వార్త:



పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యం లో భారతరత్న రాజ్యాంగ నిర్మాత ప్రముఖ న్యాయవాది బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా విద్య ఉద్యోగ మరియు రాజకీయ లో రిజర్వేషన్ల ద్వారా పొంది ప్రస్తుతం లబ్ధి పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖమ్మం నాగరాజు, ముస్లిం సెంట్రల్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ వకీల్ , కాకతీయ లా కాలేజ్ విద్యార్థి ఇంతియాజ్,మేడిపల్లి గ్రామ పంచాయతీ మాజీ సభ్యులు పుప్పాల శంకర్,సీనియర్ రైతు నాయకులు మాసం సత్యనారాయణ చింతలపేట యాదవ సంఘం మాజీ అధ్యక్షులు ముక్కెర మల్లేష్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి

### సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు




**మెట్ పల్లి కల్చరల్, ప్రభాతవార్త** భారత రత్న డా. బి. ఆర్. ఆశయాలు కొన సాగించాల్సిన అవసరం ఉందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ను ప్రతి సంవత్సరం స్మరించు కోవడమే కాకుండా, ఆయన ఆలోచనల్ని, ఆశయాలని కొన సాగించడం కూడా అంతే అవసరం అన్నారు. ముఖ్యంగా న్యాయవాదులు ఆయన సిద్ధాంతాల్ని పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, కోశాధికారి పడిగేలా శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి గజెల్లి రాందాస్, గురిజెల గోపి మరియు బార్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## బంటుపేట యువసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు.

### మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



బంటుపేట యువసేన ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బంటుపేట కాలని లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలు గౌరవంగా జీవిస్తున్నారన్నారు. బడుగులు రాజ్యాధికారం చేపట్టినప్పుడే ఆయన ఆలోచనలు అమలైనట్లని బడుగుల రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ మాలల ఐక్యత సంఘం ప్రధాన కార్యదర్శి బిట్టుగు కార్తీక్,బంటుపేట నాయకులు కారం, నరేష్, గుమ్మడి విక్రమ్, కారం రాజేందర్, కంబ అశోక్,సొగల మల్లేష్ పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## రోళ్ళవాగు ప్రాజెక్ట్ కి అనుమతులు వేగవంతం చేయండి

### నగర్ వన్ యోజన కింద పెండింగ్ నిధులు విడుదల చేయండి

### మంత్రి భూపేందర్ యాదవ్ ని కోరిన ఎంపీ అర్వింద్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో గల రోళ్ళవాగు ప్రాజెక్ట్ కి సంబంధించి అనుమతుల విషయంలో వేగవంతం చేయాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ని శనివారం నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అర్వింద్ ధర్మపురి కోరారు. ఇటీవల జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఇట్టి అనుమతుల విషయంలో చొరవ తీసుకోవాలని ఎంపీ అర్వింద్ ని కోరారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో కలిసి విన్నవించారు. అంతేకాకుండా జగిత్యాల అర్బన్ మండలంలో అర్బన్ ఫారెస్ట్ ల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం నగర్ వన్ యోజన పథకం కింద రెండు కోట్ల మంజూరు చేసిందని, ఇందులో ఇదివరకే 1.4 కోట్ల రూపాయలు విడుదల కాగా, 60 లక్షల రూపాయలు విడుదల కావలసి ఉందని, వాటిని తక్షణమే విడుదల చేయాలని కోరారు. సమస్యలను సావధానంగా విన్న మంత్రి, త్వరితగతిన పరిష్కరించి నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్, కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలియజేసారు.

## భారతీయ సంస్కృతికి ప్రతీక యోగ

### రాష్ట్ర యోగా విజేతలకు మంత్రుల అభినందన

### జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి

### కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

భారతీయ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక యోగా అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు శనివారం కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని ఎస్ఎంపీ అంతర్జాతీయ పాఠశాలలో తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన జిల్లా యోగా క్రీడాకారులను అభినందిస్తూ జాతీయస్థాయిలో కూడా పథకాలు సాధించాలని కోరారు. ప్రపంచానికి భవద్గీతను అందించిన భారతదేశం నేడు యోగాను విశ్వవ్యాప్తంగా అమలు చేయడం భారతదేశము కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ యోగా సాధన వలన సార్వత్రిక శక్తి ఆధ్యాత్మిక జ్ఞానం కలుగుతుందన్నారు.వ్యక్తి పరిపూర్ణతకు యోగా దోహదపడుతుందని అన్నారు కావున ప్రతి ఒక్కరూ యోగాలో భాగస్వా ములు కావాలని ఆయన కోరారు. యోగాను ముందు తరాల వారికి అందించాలనే లక్ష్యంతో యోగా క్రీడాకారుల సంక్షేమాన్ని గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగాను స్పోర్ట్స్ కోటాలో చేర్చారని తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఎంపికైన క్రీడాకారులు రాంచి లో ఈనెల 27 నుంచి 30 వరకు జరుగు జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు వి. అంజనీ కుమార్, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు నాగరెడ్డి సిద్ధారెడ్డి, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, కార్యదర్శి గుంటి రామకృష్ణ, కోశాధికారి పి. స్వరూప చారి, బండ రమణారెడ్డి యోగ కోచులు కిష్టయ్య ,ఆనంద కిషోర్, ప్రవీణ్ , వీణ,తదితరులు పాల్గొన్నారు



## శాంతి,ప్రజా భద్రతలలో హోం గార్డు అధికారుల పాత్ర కీలకం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

హోంగార్డుల పనితీరు ప్రశంసనీయమని,విధి నిర్వహణలో హోంగార్డుల త్యాగాలు మరువలేనివని జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పరేడ్ మైదానంలో శనివారం 63వ హోంగార్డు రైసింగ్ డే వేడుకల సందర్భంగా హోంగార్డ్ సిబ్బంది పరేడ్ నిర్వహించారు. ఈపరేడ్ కి జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ముఖ్య అతిథులుగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల పనితీరు ప్రశంసనీయమని, హోంగార్డులు పోలీస్ శాఖలో అంతర్గత భాగమని,పోలీసులతో పాటె



నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారుఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, నాగేశ్వరరావు, రవి, ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రజలందరూ ఈ నెల 21న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని, కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు పుష్పలత అన్నారు. శనివారం జిల్లా కోర్టు సముదాయంలో జిల్లాకు చెందిన న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ , పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పోలీసు అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా ఎస్పీ చంద్రయ్య, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్లఇన్చార్జి కార్యదర్శి లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ అజయ్ కుమార్ జాదవ్, డీఎస్పీ నాగేంద్రచారి, మేజిస్ట్రేట్లు ప్రవీణ్, సృజన, జ్యోతిర్మయి పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యర్థుల అభివాదం

**గంభీరావుపేట: ప్రభాతవార్త:**



గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ప్రత్యర్థులు శనివారం ఒకరినొకరు అభివాదం చేసుకున్నారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి గాండ్ల బాలలక్ష్మి , బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి చేరాల లహరి లు ఒకరినొకరు ఓట్లను అభ్యర్థించుకుంటూ అభివాదం చేసుకున్నారు. కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో సుదర్శన హోమం.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి ద్వితీయ బ్రహ్మోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు,హోమాలు,అర్చనలు నిర్వహిస్తున్నారు.బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం సుదర్శన యాగం నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీగా తరలి వచ్చి స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు.ఉత్సవాల్లో భాగంగా కస్బె కట్కూర్కు చెందిన కాంట్రాక్టర్ జూపల్లి వెంకట్ రావు స్వామివారిని దర్శించుకొని తన వంతు విరాళంగా రూ.25,116/ ను ఆలయ కమిటీకి అందజేశారు. విరాళాన్ని అందజేసిన జూపల్లి వెంకట్ రావ్ కు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కన్న కలలు నెరవేర్చాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని అందించినప్పుడే అంబేద్కర్ కు ఘనమైన నివాళి అర్పించినట్లు అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ అన్నారు. రాజన్న సిరిసిల్ల గ్రంథాలయంలో భారతరత్న అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి ఈ దేశంలో ఉన్న అణగారిన వర్గాలకు స్వేచ్ఛ సమానత్వం, హక్కులు అందించిన దేవుడని అన్నారు . కుటుంబాన్ని త్యాగం చేసి భారత రాజ్యాంగం అనే గొప్ప గ్రంథం ద్వారా స్వేచ్ఛ హక్కులు ప్రసాదించిన దేవుడు అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు ఇన్చార్జి కార్యదర్శి శంకరయ్య సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రవీణ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ బడుగు,బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ,మండల కాంగ్రెస్ నాయకులు పెద్దూరి తిరుపతి,మోర లక్ష్మీరాజం,చుక్క శేఖర్,శ్రీనివాస్ రెడ్డి యోగి తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండల కేంద్రముతో ఆయా గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టరు అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శనివారం నాయకులు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రములోఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.మహనీయుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షులు భూమయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కృషి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

:అంబేద్కర్ ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల కు రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు . అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పిస్తూ, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు పొందుపరిచిన మహా నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆలోచన విధానంతో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ముందుకు పయనిస్తుందని అన్నారు. అన్ని రంగాలతో పాటు చట్టసభల్లో అనగారిన వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాడని అన్నారు. జనాభా ఎంతో రిజర్వేషన్లు అంతే అనే నినాదంతో రాష్ట్రంలో కుల గణన తర్వాత తేలిన లెక్కల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన పార్టీగా దేశంలో మొదటి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ , సిరిసిల్ల బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ కన్వీనర్ ఆకునూరి బాలరాజు, మంగ కిరణ్, మాజీ కౌన్సిలర్లు రాగుల జగన్, రెడ్డి నాయక్, నాయకులు బొప్ప దేవయ్య, చిందం శ్రీనివాస్, ధర్మేందర్, రాగుల రాములు,




## శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**



జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి సిరిసిల్ల,వేములవాడ పట్టణాల్లో షాపింగ్ మాల్స్ ,బస్టాండు లు,వేములవాడ దేవస్థానం,అగ్రహారం దేవస్థానం, మసీదు లు తదితర ప్రదేశాల్లో పోలీసు జాగిలాలు,బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్తో కలిసి అనుమానాస్పద వస్తువులు , వాహనాలు, ప్యాకేజీలు,సంచులు,లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సహకారం ఉంటేనే భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా అమలు చేయగలమని అన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కి లేదా డయల్-100కి సమాచారం అందించాలన్నారు .జిల్లా పోలీస్ శాఖ 24 గంటలూ ప్రజల రక్షణలో కట్టుబడి ఉంటుందని తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

:గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామని పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు .ఎన్నికల విధులలో పాల్గొనే వారు నియామక పత్రం, ఫామ్ 14, ఎపిక్ కార్డు తీసుకుని తమ స్వంత మండల పరిషత్ అభివృద్ధి అధికారి, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీకి సమర్పించాలని పేర్కొన్నారు. ఆయా రిటర్నింగ్ అధికారులతో పోస్టల్ బ్యాలెట్ వెంటనే జారీ చేస్తారని తెలిపారు. వెంటనే అక్కడే ఉన్న ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటు హక్కు ను వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులందరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ బలపరిచే అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**గంభీరావుపేట: ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థిని ప్రజల మద్దతుతో భారీ మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తున్న గాండ్ల బాలలక్ష్మి తో కలిసి శనివారము విలేకరుల సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో సర్పంచ్ గా పనిచేసిన అనుభవం, గ్రామాభివృద్ధికి కృషి, భర్త ప్రమేయం లేకుండానే ప్రజలకు అందుబాటులో ఉండి మంచి పాలన అందించిన బాల లక్ష్మి తిరిగి పోటీ చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. గతంలో పార్టీ అభ్యున్నతికి పనిచేసి గ్రామ సర్పంచ్ గా ఎన్నో అభివృద్ధి కార్యమాలు చేసి ప్రజల అభిమానంతో ముందుకు వస్తున్న అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషిచేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అభ్యర్థించాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రభాకర్, లింగం పట్టణ అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, సీనియర్ నాయకులు ఎర్ర నర్సయ్య, లక్ష్మీనారాయణ గౌడ్, బంగ్లా రాజు గౌడ్, శంకర్, రాజశేఖర్, కాశీ రాములు, నుస్రత్, ఏదుల్ తో పాటు పార్టీ పక్షాన పోటీ చేసే వార్డు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### రాయికల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు ఎస్పీ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదనపు ఎస్పి శేషాద్రినీ రెడ్డి పేర్కొన్నారు అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ శనివారంరాయికల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాది దారుడితో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల



నిర్వహించడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం అల్లిపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారుఅదనపు ఎస్పీ వెంట డిఎస్పీ రఘు చందర్, రూరల్ సీ.ఐ సుధాకర్ , ఎస్.ఐ సుధీర్ రావు ఉన్నారు.

# రోళ్ళవాగు ప్రాజెక్ట్‌కి అనుమతులు వేగవంతం చేయండి

### నగర్ వన్ యోజన కింద పెండింగ్ నిధులు విడుదల చేయండి

### మంత్రి భూపేందర్ యాదవ్‌ని కోరిన ఎంపీ అర్వింద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో గల రోళ్ళవాగు ప్రాజెక్ట్ కి సంబంధించి అనుమతుల విషయంలో వేగవంతం చేయాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ని, నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అర్వింద్ ధర్మపురి కోరారు. ఇటీవల జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఇట్టి అనుమతుల విషయంలో చొరవ తీసుకోవాలని ఎంపీ అర్వింద్ ని కోరారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో కలిసి విన్నవించారు. అంతేకాకుండా



జగిత్యాల అర్బన్ మండలంలో అర్బన్ ఫారెస్ట్‌ల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం నగర్ వన్ యోజన పథకం కింద రెండు కోట్లు మంజూరు చేసిందని, ఇందులో ఇదివరకే 1.4 కోట్ల రూపాయలు విడుదల కాగా, 60 లక్షల రూపాయలు విడుదల కావలసి ఉందని, వాటిని తక్షణమే విడుదల చేయాలని కోరారు. సమస్యలను సావధానంగా విన్న మంత్రి, త్వరతగతిన పరిష్కరించి నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్, కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలియజేసారు.

# దావ వసంత సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్నికైన సర్పంచులు

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ చర్లపల్లి గ్రామంలో సర్పంచ్ గా మేడిపల్లి సునీత ఆనంద్ రెడ్డి ఉప సర్పంచ్ సుమన్ వార్డ్ సభ్యులు విజయ స్వరూప విజయ్ రాజేందర్ రాజి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఉపసర్పంచ్ గ్రామస్తులు కలిసి జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ని మర్యాదపూర్వకంగా కలవగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువ తో సత్కరించారు. సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు అందరూ కూడా ఏకగ్రీవమై ఎన్నుకుని చర్లపల్లి గ్రామాన్ని ఆదర్శంగా నిలిపరు అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జెడ్పీ చైర్పర్సన్ గా ఉన్నప్పుడు చర్లపల్లి గ్రామ అభివృద్ధికి అండగా ఉన్నామని, మున్ముందు చర్లపల్లి గ్రామ అభివృద్ధిలో తమ వంతు సహకారం ఉంటుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు ఆనంద్ రావు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కమలాకర్ రావు మాజీ సర్పంచ్ ఎల్లా రాజన్న చర్ల పల్లి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# సంతోష్ కుమార్ శాస్త్రిచే మహాభారత నవాహ్నిక ప్రవచన మహా యజ్ఞం

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రం కరీంనగర్ రోడ్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో శృంగేరి శారదా పీఠం ఆస్థాన పండితులు ప్రవచన నిధి, సనాతన ధర్మ సవ్యసాచి,డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి, గారిచే మహాభారత నవాహ్నిక ప్రవచన మహా యజ్ఞం, శనివారం ఉదయం వాసవి మాత ఆలయం నుండి టవర్ సర్కిల్, అంబేద్కర్ చౌరస్తా, న్యూ బస్టాండ్ మీదుగా రెడ్డి ఫంక్షన్ హాల్ చేరుకొని, మహాభారత ప్రవచన జ్ఞాన యజ్ఞం ప్రారంభించారు. శనివారం నుండి ఈనెల 14 వరకు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు కొనసాగుతుందని, శివ సహస్రనామ పారాయణం, సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, జరుగుతుందని, నిర్వాహకులు తెలిపారు. ప్రపంచ దేశాలన్నీ బాగుండాలంటే మన భారతదేశం బాగుండాలని, కాల మహిమ గురించి చక్కని ఉపమానాలను ఉపయోగించి శాస్త్రి గారు మహాభారతంలోని వివిధ ఘట్టాలను వివరిస్తూ,హిందూ ధర్మం గురించి వివరిస్తుంటే శ్రోతలు మంత్రముగ్ధులై విన్నారు. ఈనాటి కార్యక్రమంలో జగదాలయ ఆధ్యాత్మిక బృందం చెట్ల చంద్రశేఖర్, శ్రీల శ్రీనివాస్, మార కైలసం, కోటగిరి శ్రవణ్ కుమార్, బోనగిరి ర్నానారాయణ, ముసిపట్ల దేవేందర్, భక్తులు, మాతలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఏకగ్రీవంగా ఎన్నికైన కన్నాపూర్ సర్పంచ్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ కన్నాపూర్ గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పొట్టవత్తిని సతీష్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలవగా సతీష్ కు శుభా



కాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు ఈ కార్య క్రమంలో మాజీ ఏఎంసి చైర్మెన్ కొలుగురి దామోదర్ రావు మాజీ ఎంపీపీ రా జేంద్ర ప్రసాద్,మాజీ సర్పం చ్ బాల ముకుం దం, ప్రభాత్ సింగ్ ఠాగూర్,వక్రల రఘు, జైరాం సురేష్ పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# ఏకగ్రీవంగా ఎన్నికైన అంబారిపేట గ్రామం సర్పంచ్

### అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త**



జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామ సర్పంచ్‌గా గోడిసెల గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా గంగాధర్‌ను శాలువాతో సత్కరించి అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర ఆలయ చైర్మెన్ తక్కురీ మల్లేశం,చెట్పల్లి సుధాకర్, ప్రభాత్ సింగ్ ఠాగూర్,కత్రోజ్ గిరి,రామకృష్ణ రెడ్డి,ఏనుగుల రాజు,తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్‌కి ఘనంగా నివాళులర్పించిన భారత సురక్ష సమితి నాయకులు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా స్థానిక తహసిల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి భారత్ సురక్ష సమితి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ప్రధాన కార్యదర్శి న్యాయవాది అక్కినపల్లి కాశీనాథం సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత ఆర్థిక సామాజిక రాజకీయవేత్త అని ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మహిళల హక్కుల కొరకు కృషి చేశాడని ముఖ్యంగా దళితుల అభ్యున్నతి కొరకు పోరాటం చేసిన మహనీయుడని ఆయన ఇచ్చిన నినాదాలు చదువు సమీకరించు పోరాడు నినాదాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కులరహిత సమాజం కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో కార్యదర్శి సింగం గంగాధర్ బిసి సంక్షేమ సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు అరవ లక్ష్మి కే డి సి సి బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ కుర్షిత్ అలీ బండారి మల్లికార్జున్ నరేందుల శ్రీనివాస్ న్యాయవాది హనుమల్ల భుజంగం తునికి అంజన్న కొత్తకొండ బాలన్న గాదాసు భూమన్న ఎడమల వెంకట్ రెడ్డి బాసెట్టి ప్రభాకర్ సిరిపురం గంగారం రాయికల్ రామచంద్రం వడ్డేపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మూడవ దశ నామినేషన్‌ల ప్రక్రియ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలో మూడవ విడత మూడవరోజు గ్రామ పంచాయతీ ఎన్నికలకు డిసెంబర్ 5వ తేది నాటి కి సర్పంచ్ స్థానాలకు 873 మరియు వార్డు మెంబర్ స్థానాలకు 2639 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తెలిపారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత: కరీంనగర్ సీపీ గౌష్ ఆలం ..

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పటిష్ట చర్యలు చేపట్టింది. శనివారం కమిషనరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పోలీసు అధికారులందరితో సమీక్షా సమావేశం నిర్వహించి, భద్రతా ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.

ఎన్నికల భద్రతకు ప్రత్యేక ప్రణాళి

సమావేశంలో సీపీ మాట్లాడుతూ, ఎన్నికల బందోబస్తు ప్రణాళిక అమలుపై స్టేషన్ హౌస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమస్యాత్మక కేంద్రాలు మరియు ఓటర్ల సంఖ్య ఆధారంగా పోలీసు బలగాలను కేటాయించాలని సూచించారు. ఎన్నికల విడతల వారీగా అన్ని రూట్‌లలో పెట్రోలింగ్ వాహనాలను కేటాయించేందుకు ప్రణాళిక రూపొందించారు. సిబ్బంది కేటాయింపులపై పూర్తిస్థాయిలో సమీక్షి ంచి, వారికి అవసరమైన శిక్షణ అందించాలని ఆదేశించారు.

ఫ్లాగ్ మార్చ్‌లు – అవగాహ

ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని సీపీ ఆదేశాలు జారీ చేశారు. ఈ మార్చ్‌లలో స్థానిక ప్రజలకు ఎటువంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే, ఎన్నికల నియమావళిపై కూడా ప్రజలకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. రౌడీ షీటర్లపై కఠిన చర్యలుశాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు, కమిషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్ల బైండోవర్‌లను పూర్తిగా పూర్తి చేశామని సీపీ వెల్లడించారు. వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై కఠిన చర్యలు

గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సీపీ గౌష్ ఆలం నిర్వహించిన సమీక్షా సమావేశంలో, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వ్యక్తులు లేదా పార్టీల ప్రతినిధులపై చట్ట ప్రకారం కఠినమైన కేసులు నమోదు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రలోభాలు, బెదిరింపులు లేదా హింసాత్మక చర్యలకు పాల్పడే వారిపై ఏమాత్రం ఉపేక్ష చూపకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, తద్వారా ఎన్నికలు నిష్పక్షపాతంగా శాంతియుత వాతావరణంలో జరిగేలా చూడాలని సీపీ అధికారులను గట్టిగా ఆదేశించారు.

ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు , రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు శ్రీనివాస్, శ్రీమతి మాధవి, విజయకుమార్, వెంకటస్వామి, యాదగిరిస్వామి, వేణుగోపాల్, వాసాల సతీష్‌తో పాటు ఇతర అధికారులు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.





# కమీషనరేట్‌లో ఘనంగా 63వ హోంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవం..

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కరీంనగర్ పోలీస్ కమీషనరేటు కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో శనివారం 63వ హోంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హోంగార్డుల అమూల్య సేవలను ప్రశంసిస్తూ ప్రత్యేక సందేశం ఇచ్చారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, హోంగార్డ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. మన దేశంలో ఈ వ్యవస్థను 1946లో బాంబేలో ఏర్పాటు చేశారని గుర్తుచేశారు.

"అత్యవసర పరిస్థితులలో తక్షణ స్పందన, సమర్థవంతమైన బందోబస్తు విధులు, మరియు ప్రజా రక్షణ చర్యల్లో హోంగార్డుల సేవలు అమూల్యం" అని సీపీ కొనియాడారు. విధుల్లో అంకితభావం ప్రతిభ కనబరిచిన హోంగార్డులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. వారికి జ్ఞాపికలు మరియు ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. ఈ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వాలీబాల్ మరియు ఇతర క్రీడా పోటీల్లో విజయం సాధించిన సిబ్బందికి ట్రోఫీలు, బహుమతులు ప్రదానం చేశారు. క్రీడా కార్యక్రమాలు సిబ్బందిలో శారీరక సామర్థ్యం మరియు మానసిక ఉల్లాసం పెంపొందించడంలో తోడ్పడతాయని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు విజయకుమార్, వెంకటస్వామి, యాదగిరిస్వామి, హోంగార్డు ఆర్.ఐ. శ్రీధర్ రెడ్డితో పాటు ఇతర ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ.లు పాల్గొన్నారు.



# .. ట్రాఫిక్ పోలీస్ తనిఖీలు: ..

## నెంబర్ ప్లేట్ లేని 73 వాహనాలపై జరిమానా..

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు, శనివారం కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు నగరంలో విస్తృత వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీలలో, ముఖ్యంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో, సరైన నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా మొత్తం 73 వాహనాలను గుర్తించి, వాటి యజమానులపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. జరిమానాలు విధించిన అనంతరం, ఆయా వాహనాలకు తక్షణమే సరైన నెంబర్ ప్లేట్లను బిగింపజేసి పంపినట్లు కరీంనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టరు కరీంఉల్లాఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కరీంఉల్లాఖాన్ మాట్లాడుతూ, పౌరులు రోడ్డు భద్రతా నియమాలను, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సరైన నెంబర్ ప్లేట్లు కలిగి ఉండటం చట్ట ప్రకారం అత్యవసరమని, భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.



# ఏకగ్రీవ సర్పంచులు వీరే...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా రెండో విడుత నామినేషన్ల ఉప సంహరణ శనివారంతో ముగిసింది. 35 గ్రామ పంచాయతీలు కలిగి ఉన్న ఇల్లంతకుంట మండలంలో 8 గ్రామాల్లో సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొన్ని చోట్ల బరిలో ఒక్కరే మిగలడంతో ఏకగ్రీవం కాగా, చాలా వరకు ప్రత్యర్థులు బరిలో ఉన్నప్పటికీ బుజ్జగింపులు, ఇతర కారణాలతో పోటీ నుంచి తప్పుకొన్నారు. దీంతో ఏకగ్రీవం అనివార్యమైంది. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచుల్లో కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి(ముస్కానీపేట), బొల్లం మంజులరమేశ్ (తిప్పాపూర్), బద్దం శేఖర్ రెడ్డి (గాలిపెల్లి), పండుగ అనితతిరుపతి(జంగంరెడ్డిపల్లి), జక్కుల మల్లవ్వ(కిష్టారావుపల్లి), జుట్టు శేఖర్ (పత్తికుంటపల్లి), కంకటి కళ్యాణ్ (చిక్కుడువానిపల్లె), పోతరాజు చంటి (కేశన్నపల్లి) ఉన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులంతా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు కావడం విశేషం. అలాగే గన్నేరువరం మండలం పీచుపల్లి గ్రామ సర్పంచుగా రాజిరెడ్డి, బెజ్జంకి మండలం నర్సింహులపల్లి గ్రామ సర్పంచుగా జెట్టి రమేశ్ లు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్ మండలాల్లో ఒక్క పంచాయతీ కూడా ఏకగ్రీవం కాలేదు. దీంతో ఆయా మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఇదిలా ఉండగా, ఇల్లంతకుంట మండలంలో 8 గ్రామాల్లో సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం కావడంపై మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం ప్రకటించారు. ఏకగ్రీవ సర్పంచులను ఆయన అభినందించారు.

# కరీంనగర్ వార్త

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోపదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న 288 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ప్రిన్సిపాల్ ఎం వనజ, డాక్టర్ బి సరిత ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్ మాధవి, స్పెషల్ ఆఫీసర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. తిమ్మాపూర్ మోడల్ స్కూల్ 100, కేజీబీవీ 38, ఎం జె పి బాలికలు 40, సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ బాలికలు లో 110 పరీక్ష ప్యాడ్ లను విద్యార్థులకు అందించారు ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ సెక్టర్లలో చదివే పదివేల మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం వనజ, పి సరిత, సిహెచ్ మాధవి, స్పెషల్ ఆఫీసర్ పడాల జ్యోతిర్మయి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# ఆలుగునూర్ లో డా. బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...

**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్**

మండలం అలుగునూర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు దాసం కమలాకర్, దొంత శ్రీనివాస్, దాసం నాగేందర్, కర్ర కిషన్, కుంభాల లింగయ్య, దాసం రమేష్, మాల కులాల యునైటెడ్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి జిల్లా కన్వీనర్ రౌతు రవికుమార్, గట్టేపల్లి దిలీప్ కుమార్ యువజన సంఘం నాయకులు దాసం ప్రేమ్ కుమార్ వొద్దమల్ల కౌశిక్ ముత్తమల్ల నిఖిల్, హనుమండ్ల ప్రవీణ్, నాయకులు సింగిరెడ్డి స్వామి రెడ్డి, కంది లక్ష్మీ మ్మనారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, జాప రత్నాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, తమన్నవేణి రమేష్ యాదవ్, పోలగాని మహేష్, కాత కొమరయ్య , వివిధ యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ ప్రగతిపై దృష్టి సారించు.. నీకు అండగా నేనున్నా..

## పార్టీ బలపడింది.. రేపు ఎగిరేది కాంగ్రెస్ జెండే.. సిఎం రేవంత్ నోట హుజురాబాద్ అభివృద్ధి పాట...

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

ప్రజాస్వామ్యంలో పార్టీలు, నాయకులు వస్తు పోతుంటారు. ప్రజలకు నాయకులుగా కాకుండా సేవకులుగా మిగిలిపోయేది నీలాంటి వారే. హుజురాబాద్ ప్రగతిపై తమ్ముడు ప్రణవ్ దృష్టి సారించు.. నీకు అండగా నేనున్నా.. గడిచిన రెండేళ్లలో పార్టీ బలపడింది.. రేపు రాబోయే రోజుల్లో హుజురాబాద్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండే అంటూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రెండు రోజుల క్రితం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబుకు కొండంత ధైర్యం నూరిపోసిన సంఘటన హుస్నాబాద్ రెండేళ్ల ప్రజాపాలన విజయోత్సవాలపై జరిగిన సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణవ్‌బాబుతో హుజురాబాద్ ప్రజా సంక్షేమం పార్టీ బలోపేతంపై కొద్ది నిమిషాల పాటు సమాచారం అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా సమగ్రమైన ప్రణాళిక రూపొందించుకుని మరింత ముందుకు సాగాలని నియోజకవర్గ అభివృద్ధికి కావల్సిన నిధులు ఇవ్వడానికి నేను నీకు అండగా ఉన్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన అభయం ఒడితల ప్రణవ్‌కు వెయ్యి ఎనుగుల బలాన్ని ఇచ్చిందని ప్రభాతవార్త అడిగిన ప్రశ్నకు ఒడితల ప్రణవ్ ఉత్సాహంతో హుజురాబాద్ యోగక్షేమాలపై సిఎం అడిగి తెలుసుకున్న విషయాలు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్నారని హుజురాబాద్‌లో అంతకు మించిన రెట్టింపు ఉందని గ్రామపంచాయితీలు బలంగా ఉంటేనే.. రేపు రాష్ట్రం అన్ని రంగాలలో ముందడుగు వేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణవ్‌కు సూచించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో 108 గ్రామపంచాయితీలలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికి మొదటి దఫాలో అందజేసామని అనేక గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు పూర్తయి గృహప్రవేశాలు జరుగుతున్నాయని ప్రణవ్ ముఖ్యమంత్రితో గర్వంగా చెప్పుకున్నారు. రేపు రాబోయే రెండోవ దశ ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన పేదలందరికి ఏప్రిల్ మాసంలో అందరికి మంజూరు చేయడం జరుగుతుందని, పెన్షన్లు, రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియగానే కొనసాగుతాయని ప్రణవ్ బాబు అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులు రానున్న ఆరు మాసాలలో పూర్తి చేస్తామన్నారు. జరుగుతున్న పంచాయితీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించబోతున్నారని ఇది ప్రభుత్వ ప్రజాపాలనకు నిలువెత్తు దర్పణం అన్నారు. ఇప్పటికే హుజురాబాద్ నియోజకవర్గం రెండు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి అనంతమైందని కాంగ్రెస్ ప్రభుత్వం మరో 10 సంవత్సరాల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉంటుందని, ఈ లోపు హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్ది రాష్ట్రానికే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు, జిల్లా డిసిసి అధ్యక్షుల ఆశీస్సులు ఉన్నాయని ప్రణవ్ బాబు ధీమా వ్యక్తం చేసారు. ఈ నెల 11వ తేదిన, 17వ తేదిన రెండు దఫాలలో జరుగుతున్న నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు విజయకేతనం ఎగురవేస్తున్నారని గ్రామాగ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ఒడితల ప్రణవ్ బాబు ప్రభాతవార్తతో అశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# హుజురాబాద్ డివిజన్‌లో..

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం.. 69వ వర్ధంతి వేడుకల్లో.. నేతల సందేశం..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల అశాజ్యోతి స్వర్గీయ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు శనివారం హుజురాబాద్ డివిజన్‌లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండలాలలో ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మేధావులు, విద్యార్థి సంఘాల నేతలు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో



అంబేద్కర్ విగ్రహానికి ఆర్టీసీ డిపో మేనేజర్ వంగల రవీంద్రనాథ్, కమీషనర్ కెంసారపు సమ్మయ్య, హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ వద్లూరి విజయ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించగా, జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, అంబేద్కర్ సంఘాల నాయకులు గూడెపు సారంగపాణి, మొలుగూరి సదయ్య, అరుకాల వీరేశలింగం, ఎర్ర సతీష్‌రెడ్డి, మేదరి సంఘం నాయకులు రవీందర్‌లు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హుజురాబాద్‌లో జెఎసి నేతలు రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, న్యాయవాది ముక్కెర రాజు, సందమల్ల బాబు, వేల్పుల ప్రభాకర్, మల్లయ్యలతో పాటు పలువురు ప్రజాసంఘాల నాయకులు నివాళులు అర్పించారు. చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయితీలో అంబేద్కర్ విగ్రహానికి గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొలంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయితీలో సర్పంచ్‌బరిలో ఉన్న అభ్యర్థులు ఆకినపల్లి శిరిష, వంతడుపుల కస్తూరి, పలువురు దళిత సంఘాల నేతలు, పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మహ్మద్ అయాజ్, కెంసారపు సమ్మయ్య, డిఎం రవీంద్రనాథ్‌లు మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేసి, భారతదేశాన్ని సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర్య దేశంగా తీర్చిదిద్దుటకు భారత రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు అందించిన మహానీయుడని వారు కొనియాడారు. దేశంలో ప్రజలకు సమాన హక్కులు అందించి, సమసమాజ స్థాపనకు, దేశ అభివృద్ధికి కృషి చేసాడని వక్తలు కొనియాడారు. ఆయన రాసిన ఫలాలను నేటికి మనం అనుభవిస్తున్నామని వారు అన్నారు. అంబేద్కర్ ఆశయాలను రానున్న తరాలకు అందించడానికి ముందుకు తీసుకెళ్లాలని అప్పుడే మనందరం ఆయనకు అందించిన ఘననివాళులు అవుతాయని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తునికి సమ్మయ్య, డికె రమేష్, పంజాల శ్రీధర్, యండి ఇమ్రాన్, నేరేటి రమేష్, డాక్టర్ తడికమల్ల శేఖర్, రుద్రారపు కుమార్, శ్రీపాటి వేణు, రవీందర్, ఇల్లందుల సమ్మయ్య, వేల్పుల రత్నం, కొలిపాక మహేష్, రాజు, రవీందర్, సొల్లు సునీత, ముత్యం రాజు, ఎబివిపి నాయకులు కొయ్యడ అంజి, అభిలాష్, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ సూర్య, అయ్యప్ప శ్రీనివాస్, తిరుపతి శ్రీనివాస్, చాంద్‌పాషాలతో పాటు డివిజన్ పరిధిలో పలు రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాల నేతలు, మేధావి వర్గాలు అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.





# హుజూరాబాద్ వార్త

## హుజురాబాద్ లో పెరిగిన నామినేషన్లు

### -- బరిలో నిలిచేది ఎందరో...???

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల పదవుల కోసం జరుగుతున్న ఎన్నికల్లో మూడో విడతలో నామినేషన్ల గడవు శుక్రవారంతో ముగియడంతో హుజురాబాద్ డివిజన్ లోని 5 మండలాల్లో భారీగా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. హుజురాబాద్ డివిజన్ లో ఐదు మండలాలు ఉండగా హుజురాబాద్ (20), జమ్మికుంట (20), ఇల్లందకుంట (18), వెన్కపల్లి సైదాపూర్ (27), వీణవంక (26) మండలాల్లో మొత్తం 111 సర్పంచ్ స్థానాలకు గాను చివరి రోజున 912 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కాగా హుజురాబాద్ మండలంలో 149 మంది అభ్యర్థులు సర్పంచ్ పదవి కోసం నామినేషన్ దాఖలు చేయగా, వీణవంక మండలంలో 225 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఐదు మండలాల్లో కలిపి ఒక 1034 వార్డులు ఉండగా మొత్తం వార్డు సభ్యుల పదవుల కోసం 2941 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజు మంచి రోజు కావడంతో అన్ని మండలాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల పదవుల కోసం నామినేషన్లు వేయడానికి అభ్యర్థులు భారీ సంఖ్యలో తమ నామినేషన్లను వేశారు. ఐదు గంటల సమయంలో నామినేషన్ల గడువు ముగియగా అప్పటి వరకే నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులకు అధికారులు టోకెన్లు ఇచ్చి రాత్రి 9 గంటల వరకు వారి నామినేషన్లను ఆన్ లైన్ లో చేశారు. కాగా ఈ సమయంలో సర్వర్ మొరాయించడంతో అభ్యర్థుల నామినేషన్లు అప్ లోడ్ చేయడానికి అధికారులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దీంతో రాత్రి 9 గంటల వరకు కూడా నామినేషన్లను పలు మండలాల్లో అప్ లోడ్ చేస్తూనే ఉన్నారు. హుజురాబాద్ మండలంలో సర్పంచ్ పదవి కోసం సింగాపూర్ లో అత్యధికంగా 13 మంది, పెద్ద పాపయ్యపల్లి, శాలపల్లి - ఇందిరానగర్ లో 11 మంది, కనుకులగిద్ద గ్రామంలో నలుగురు మాత్రమే నామినేషన్లు వేశారు. జమ్మికుంట మండలంలో వావిలాలలో అత్యధికంగా 17 మంది, కోరపల్లి, మడిపల్లి లలో 14 మంది, శంభునిపల్లి గ్రామంలో 3 మాత్రమే నామినేషన్లు వేశారు. వీణవంక మండలంలో కోర్కల్ లో 20 మంది, మామిడాల పల్లిలో 18 మంది, లస్మక్కపల్లెలో 3 నామినేషన్ వేశారు. ఇల్లందకుంట మండలంలో పాతర్లపల్లి, రాచపల్లి గ్రామాల్లో అత్యధికంగా 15 మంది, గడ్డివానిపల్లి, వాగొడ్డు రామన్నపల్లిలలో ఐదుగురు నామినేషన్ వేశారు. సైదాపూర్ మండలంలో అత్యధికంగా ఎలబోతారం గ్రామంలో 18 మంది, వెన్నంపల్లిలో 15, సోమారం, గుజ్జులపల్లి, నల్లాని రామయ్య పల్లి లో నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు. కాగా నామినేషన్ల ఉపసంహరణకు తొమ్మిదో తేది వరకు గడువు ఉండడంతో నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు ఇతరులను ఉపసంహరించుకోవడానికి మంతనాలను మొదలుపెట్టారు.

## అంబేద్కర్ కు కొవ్వొత్తులతో నివాళి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజాసంఘాల నాయకులు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి, బడుగు, బలహీన వర్గాలకు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, డాక్టర్ టి. శేఖర్, తునికి సమ్మయ్య, మేకల రవీందర్, గడిపే రాజు, పసుల స్వామి, రామ్ రాజేశ్వర్, కెఆర్ బిక్షపతి, ఈ. చంద్రశేఖర్, ప్రభాకర్, సహదేవ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

**పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

**పారిశుద్ధ్య కార్మికులకు మెగా మెడికల్ క్యాంప్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మెడికవర్ ఆసుపత్రి కరీంనగర్ వారి సౌజన్యంతో శనివారం మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి, ఆఫీస్ సిబ్బందికి బిపి, ఇసిజి, 2డి ఈకో గుండెకు సంబంధించిన అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. ఫిజీషియన్ డాక్టర్ రావికంటి నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా 40 సంవత్సరాల వయసు దాటిన వారు ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒకసారి అన్ని రకాల పరీక్షలు చేయించుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే క్రమంలో వారు ఎంతో కష్టపడుతున్నారని,



వారి ఆరోగ్యం దృష్ట్యా ఇలాంటి మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లింగయ్య, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, జూనియర్ అకౌంటెంట్ నాగవేణి, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజు, డాక్టర్లు ప్రకాష్, మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీను, మున్సిపల్ ఆఫీస్, పారిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలి

రామగుండం సిపి అంబర్ కిషోర్

పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

గ్రామ స్థాయిలో పని చేస్తున్న పోలీస్ సిబ్బంది తమ తమ గ్రామాల్లో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ తెలిపారు. ఇటీవల నూతనంగా ప్రారంభించిన పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌ను సిపి అంబర్ కిషోర్ శనివారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఎస్ఐ బుద్దె మల్లేష్‌ను ఎన్నికల సరళి గురించి, నామినేషన్ కేంద్రాల (క్లస్టర్ల) వద్ద బందోబస్తు గురించి, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో అడిగి తెలుసుకొని పలు సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. అదేవిధంగా రౌడీషీటర్ల వివరాలు తెలుసుకొని, వారి కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులకు




ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం కావాలని సూచించారు.

# మానవాళి ఉన్నంత వరకు అంబేద్కర్ ఆశయాలు కొనసాగుతాయి

బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

**గోదావరిఖనిలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



మానవాళి ఉన్నంత వరకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలు కొనసాగుతాయని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతిని బిజెపి ఎస్సీ మోర్చ జిల్లా నాయకులు మచ్చ విశ్వాస్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంతు గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు ఈ రోజు సమాజంలో తలెత్తి బ్రతుకుతున్నారంటే, అణగారిన వర్గాల వారికి హక్కులు దక్కించుకుంటున్నాయంటే అది అంబేద్కర్ కృషి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ, జిల్లా నాయకులు జక్కుల నరహరి, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్, మండల అధ్యక్షులు భూమన్న, అపర్ణ, సీనియర్ నాయకులు జనగామ శివరాం, పంగ రవి, కండె సాగర్, బుంగ మహేష్, దళిత సంఘాల నాయకులు ధనాల ప్రకాష్, జక్కుల పద్మ, రాజ్ కుమార్ చారి, కాదాసి శంకర్, సాయి పవన్, సునీల్, దిలీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆదర్శాలే దేశానికి దిక్సూచి

ఐఎన్‌టియూసీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ రూపకర్త, సమానత్వం-న్యాయం-స్వేచ్ఛ-సౌహార్దం వంటి విలువలకు జీవం పోసిన బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఐఎన్‌టియూసీ ఆధ్వర్యంలో జనక్ భవనంలో నిర్వహిం చిన కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతన సలహా మండలి అధ్యక్షుడు, ఐఎన్‌టి యూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. జనక్ ప్రసాద్ నివాళులర్పించారు. కార్యక్రమానికి ఆర్జీ-1 ఉపాధ్యక్షుడు సదానందం అధ్యక్షత వహించారు. జనక్ ప్రసాద్ అంబేద్కర్ శనివారం చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మాట్లాడిన ఆయన అంబేద్కర్ దేశానికి కేవలం రాజ్యాంగం ఇవ్వలేదు.. ప్రతి మనిషి గౌరవంగా, సమాన హక్కులతో జీవించే సమాజం ఎలా ఉండాలో కూడా చూపించారు" అని అన్నారు. అంబేద్కర్ సేవలను గుర్తుచేసుతూ తెలిపారు. కార్యక్రమంలో నరసింహ రెడ్డి, ధర్మపురి, కంపెల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, వికాస్ కుమార్ యాదవ్, రవీంద్ర రెడ్డి, జీవన్ జోయెల్, వడ్డేపల్లి దాస్, ఆరేపల్లి శ్రీనివాస్, గడ్డం కృష్ణ, గరిగె స్వామి, నీరటి సాగర్, హనుమాండ్ల నవీన్, తిరుపతి గౌడ్, బాపు, గడ్డం వెంకటేశ్వర్లు, ధర్మయ్య, కుమారస్వామి, బుచ్చిరెడ్డి, అల్లావుద్దీన్, సత్యనారాయణ పాల్గొన్నారు.



## పెద్దపల్లి వార్త

# కుక్కలకు రేబిస్ వ్యాక్సినేషన్

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం పారిశ్రామిక ప్రాంతం 48వ డివిజన్‌లోని వెటర్నరీ హాస్పిటల్ వద్ద ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ వేయడం జరిగింది. ప్రజలు తమ పెంపుడు కుక్కలతో పాటు ప్రాంతంలోని ఇతర కుక్కలకు కూడా వ్యాక్సిన్ వేయించుకోవాలని మాజీ కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్ సూచించారు. కుక్క కరిచినా, గోకినా వెంటనే సబ్బుతో కడిగి ప్రభుత్వ ఆస్పత్రిలో వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయభాస్కర్, డా.శ్రీదేవి, రామగుండం పశువైద్య శాల వైద్యాధికారి పల్లె ప్రసాద్, సిబ్బంది శేఖర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో బాంబ్ స్క్వాడ్, జాగిలాలతో విస్తృత తనిఖీలు

ప్రజలకు భద్రత, మనోధైర్యం కల్పించడమే మా లక్ష ్యం

గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

బ్లాక్ డే సందర్భంగా గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి



నేతృత్వంలో పట్టణంలో రద్దీగా ఉండే ప్రాంతాలలో బాంబ్ స్క్వాడ్, జాగిలాలతో శనివారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. జన సంచారం ఎక్కువగా ఉండే ఏరియాలలో పోలీసులు అడుగడుగున సోదాలు జరిపారు. గోదావరిఖని బస్టాండ్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, లక్ష్మి నగర్ వ్యాపార సముదాయాలలో, రమేష్ నగర్, అడ్డగుంటపల్లితోపాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు ముమ్మరం తనిఖీలు చేశారు. ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా సోదా చేపట్టారు. అదేవిధంగా నిత్యం రద్దీగా ఉండే దుకాణ సముదాయాల ప్రాంతాల్లో నిలిచి ఉన్న వాహనాలను బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతాన్ని బాంబు స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు జరిపింది. అనుమానం వచ్చిన వస్తువులను బ్యాగ్‌లను జాగిలాలతో సోదాలు చేశారు. తనిఖీలలో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశంసా పత్రం అందుకున్న హోంగార్డు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రామగుండం కమిషనరేట్‌లో శనివారం 63వ హోంగార్డు రైసింగ్ డే వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో పెద్దపల్లికి చెందిన హోంగార్డు కె. రాజేశం ఉత్తమ సేవలు అందించినందుకుగాను సిపి అంబర్ కిషోర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారులు, తోటి సిబ్బంది హోంగార్డు రాజేశంను అభినందించారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

మండల తహసిల్దార్ పి నవీన్ కుమార్



**చొప్పదండి ప్రభాత వార్త,** లయన్స్ క్లబ్ అందిస్తున్న సామాజిక సేవలు అభినంద నీయమని మండల తహసిల్దార్ పి, నవీన్ కుమార్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం పదివేల విలువగల ప్లేట్లను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు విద్యారంగంలో రాణించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గుర్తింపును తీసుకొని రావాలని సూచించారు ప్రణాళిక బద్దంగా చదువుకుంటే కలలు నెరవేర్చుకోవచ్చని అన్నారు ప్రభుత్వ అందిస్తున్న సేవలను విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు . అనంతరం మండల తహసిల్దార్ నవీన్ కుమార్ ను లైన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగం శ్రీనివాస్, ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ పెద్ది లక్ష్మికాంతం, సెక్రటరీ దూసరాము, కోశాధికారి వల్లాల జగన్, క్లబ్ అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ, కార్యదర్శి సిరిపురం రాజు, రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్, జోన్ చైర్మన్ చింతల రవి, క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ వల్లాల కృష్ణహరి, తొడుపునూరి లక్ష్మయ్య, సభ్యులు నలుమాచు సుధాకర్, మాదూరి శ్రీనివాస్, రాజేష్ పవార్, తాటిపెల్లి అంజయ్య తాటి పెల్లి శివ కుమార్, రాచర్ల లక్ష్మణ్, బొల్లం సాంబమూర్తి, తుకారాం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం పట్టణ శాఖ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 70వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంబేద్కర్ అందించిన సేవలను కొనియాడుతూ ప్రశంసించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కడారి గంగరాజు, మండల ప్రధాన కార్యదర్శి, కళ్లేపెల్లి అరవింద్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి చింటూ, మాజీ కౌన్సిలర్ కొత్తూరి మహేష్, మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దేల్లి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు కడారి శంకర్, మాచర్ల దినకర్, రిటైడ్ ఉద్యోగులు గొలిపెల్లి మోహన్, కడారీ రాజలింగం, ఎనగంధుల రాజయ్య, భీమ్ రాజ్, కళ్యాణ్, శ్రీనివాస్, చంద్రయ్య, రాజేందర్, ప్రభాకర్, వినయ్ మరియు అంబేద్కర్ సంఘం యువకులు పాల్గొనడం జరిగింది.

## మల్యాల మండలంలో అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలంలో రెండవ విడత ఈనెల 14న జరగనున్న పంచాయతీ ఎన్నికల లో పోటీ నుండి విరమణ అనంతరం మండలంలో 19 గ్రామాలు ఉండగా, శనివారం విత్ డ్రా ల అనంతరం 80 మంది సర్పంచ్ స్థానాల్లో అభ్యర్థులు పోటీలో మిగిలినారు, కాగా మండల వ్యాప్తంగా186 వార్డు సభ్యుల స్థానాలకు గాను 20 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా ఎన్నికల బరిలో 480 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు, ఇదిలా ఉండగా శనివారం అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో మిగిలిన సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికల గుర్తులను కేటాయించినట్లు మండల అధికారులు వెల్లడించారు,

## లెదర్ పార్క్ ఏర్పాటు చేయాలని పాదయాత్ర

చొప్పదండి ప్రభాతవార్త,




చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో లెదర్ పార్క్ నిర్మాణం చేపట్టి కేటాయించిన స్థలానికి హద్దులు నిర్ణయించాలని పాద యాత్ర నిర్వహించారు ఈ మేరకు తెలంగాణ లెదర్ ఇండస్ట్రీయల్స్ సాధన చర్మకారుల ఉత్పత్తి దారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డా. బీ.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా లీడ్ క్యాప్ ద్వార శిక్షణపొందిన చర్మకారులు ఆత్మ గౌరవ పాదయాత్ర కరీంనగర్లోని బాబు జగ్జీవన్ రావు విగ్రహం నుండి కోర్టు అంబేద్కర్ విగ్రహాము వరకు పాద యాత్ర చేసి అంబేద్కర్ విగ్రహామునకు పూల మాల వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా తెలంగాణ లెదర్ ఇండస్ట్రీయల్స్ సాధన చర్మకారుల ఉత్పత్తి దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పొత్తూరి రమేష్ మాట్లాడుతూ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సంబంధిత అధికారులు లెదర్ పార్క్ కు కేటాయించిన భూమిని కబ్జా కు గురి కాకుండా సరిహద్దులు నిర్ణయించి శిక్షణ పొందిన చర్మకరులకు పరిశ్రమ ఏర్పాటు చేసి కొని వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో, పైసా దుర్గయ్య, కే.చంద్రయ్య, సుంకె హరికృష్ణ, కొండ పోచయ్య, బత్తుల సత్తయ్య, కొంకటి లచ్చయ్య, కట్ల బాలవ్వ, కొంకటి మధు, బొడ ఆనంద్, పైసా అజయ్, పైసా లచ్చయ్య పాల్గొన్నారు.

## మల్యాల్ లో అంబేద్కర్ వర్ధంతి

మల్యాల, ప్రభాత వార్త



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం మల్యాల మండలంలో నిర్వహించారు,, ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారా ఈరోజు ఎన్నో ఫలాలను అందుకుంటున్నమని పేర్కొన్నారు, కార్యక్రమంలో మండలంలోని అంబేద్కర్ సంఘం నాయకులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు,

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కొండపాక గ్రామంలో శనివారం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిందాల అంజన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంజన్నతో పాటు పార్టీలకతీతంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ దళితులు, బహుజనులు, మైనార్టీలు ఏకమై రాజ్యాంగాన్ని పరిరక్షించాలని, పౌరులందరూ స్వేచ్ఛగా, సమానత్వంగా, నిర్భయంగా జీవించేలా భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ హక్కులు కల్పించాడని అన్నాడు. అంతే కాకుండా భారత దేశ ఆర్థిక వ్యవస్థతో పాటు మహిళల అభివృద్ధికి కృషి చేశాడని వివరించాడు. ఈ కార్యక్రమంలో రామగుండం రాజ్ కుమార్, రమేష్, గిరిబాబు, భూమయ్య, శ్రీనివాస్, మ్యదగోని శ్రీనివాస్, ఆవాల రామకృష్ణ తో పాటు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లో శనివారం భక్తుల రద్దీ పెరిగింది, వేములవాడ రాజన్న ఆలయం నుండి భక్తులు నేరుగా ఉండగట్టుకు చేరుకోవడంతో ఆలయ పరిసరాలన్నీ రద్దీగా మారాయి, ఉదయానికల్లా భక్తులు కొండపైకి చేరుకొని పుణ్యాస్నానాలు ఆచరించి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో క్యూ లైన్లు నిండిపోగా ఆలయ పరిసరాలలో వేచి ఉన్న భక్తులు దర్శనం లైన్ కోసం ఎదురు చూశారు, కాగా భక్తులకు ఆలయ అధికారులు సిబ్బంది ఏప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు

## మాతా శిశు ఆరోగ్య విధానాలపై గర్భిణీలకు అవగాహన

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా ఉప వైద్యాధికారి జైపాల్ రెడ్డి సందర్శించారు, ఈ సందర్భంగా, ఆరోగ్య కేంద్రంలో ఔషధాలు, ఫార్మసీ, వ్యాక్సిన్ నిలువలు, ల్యాబ్ పరికరాలు, ఓపి నమోదును పరిశీలించి ఆయా అంశాలపై వైద్య సిబ్బందితో సమీక్షించారు, అనంతరం ఆస్పత్రికి వచ్చిన గర్భిణీలకు మాతా శిశు ఆరోగ్య విద్యా విధానంపై అవగాహన కల్పించారు, గర్భిణీలు ఆహార సూచనలు పాటించాలని, ప్రతిరోజు పాలు, గుడ్లు, పప్పులు, ఆకుకూరలు పండ్లు తగినంత నీరు తీసుకోవాలని సూచించారు, కార్యక్రమంలో వైద్యాధికారి మోనిక సిబ్బంది పాల్గొన్నారు

## నేడు మల్యాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మల్యాల, ప్రభాతవార్త** మండలంలోని తక్కలపల్లి 11 కెవి విద్యుత్ ఫీడర్ పరిధిలో అంతరాయంగా ఉంటున్న చెట్ల కొమ్మలను తొలగించడంతో పాటు ఫీడర్ పరిధిలో మరమత్తు పనులు చేపట్టుతున్నందున ఈనెల 7 ఆదివారం రోజు ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని మల్యాల విద్యుత్ ఏ ఈ దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు, దీనివలన మల్యాల విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని మల్యాల వ్యవసాయబావులకు, విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు, అంతరాయం కు రైతులు సహకరించాలని కోరారు,

# ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా

ఎన్నికల నియమావళిపై అవగాహన

వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు శాంతి యుత వాతావరణం లో ఓటు హక్కు ని వినియోగించు కోవాలి అని వేములవాడ రూరల్ ఎస్ ఐ మండలం లోని 17 గ్రామాలలో తిరుగుతూ ప్రజల కు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి విభేదాలు సృష్టించవద్దు అని ఎలాంటి ప్రలోభాలకు లొంగవదద్దు అని ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రతి ఓటరు నియమా వళిని తప్పక పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాటించవ లసిన నిబంధనలు, ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాలను ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల పేరుతో గ్రామాల్లో వర్గాలు లేదా విభేదాలు సృష్టించడం పూర్తిగా చట్ట విరుద్ధం.సామరస్య వాతావరణాన్ని కాపాడాలి.ఓటర్లు మద్యం, నగదు, ఉచితాల పంపిణీ లాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఉండాలి అని కోరారు.ఇటువంటి పంపిణీకి పాల్పడే వారిపై, ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా ఎన్నికల సందర్భంలో విద్వేష పూరిత పోస్టులు లేదా అభ్యంతరకర కంటెంట్‌ను షేర్ చేస్తే, వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిష్పక్షపాతంగా, భయం లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనవసరం గా కేసు లు చేసుకొని భవిష్యత్తులో ఇబ్బంది పడకూడదు అని సూచించారు.

# వేములవాడలో ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుక

**ఘనంగా నివాళులు అర్పించిన పట్టణ కాంగ్రెస్ నాయకులు**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:





రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేములవాడలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేటి యువత అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరగాయల కొమురయ్య సాగరం వెంకటస్వామి కనికారపు రాకేష్ పులి రాంబాబు బింగి మహేష్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

చందుర్తి - ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్, అంబేద్కర్ 67వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి బ్యాంకు మేనేజర్ గుడిసె విజయ్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ కోర్టు బార్ హాల్‌లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో శనివారం బార్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం బార్ అధ్యక్షులు గుడిసె సదానందం అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, పొత్తూరు అనిల్ కుమార్,పిట్టల మనోహర్, కటకం జనార్ధన్, గుజ్జే మనోహర్, నాగుల సంపత్ కుమార్, బొజ్జ మహేందర్ బీమా మహేష్ బాబు, ఒద్యారం వేణు,పొత్తూరు మల్లేశం తదితరులున్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

కోనరావుపేట ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారు శనివారం కొనరావుపేట మండల కేంద్రంలో నవభారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘననివాళి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నవభారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భౌతికంగా మరణించి 69 సంవత్సరాలు అవుతున్నప్పటికీ భారత రాజ్యాంగం ద్వారా జీవించే ఉన్నాడని, దేశ ప్రజలకు సమానమైన హక్కులు కల్పించడం కోసం తన కుటుంబాన్ని సైతం త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. నేటి సమాజం అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని మహనీయుల ఆశయ సాధనకు ముందుకు రావాలని ఈసందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు మాందాల లింబయ్య ప్రభాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యాస శ్రీనివాస్,మాల మహానాడు మండల అధ్యక్షులు మాందాల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు బత్తుల దీపక్, యాస ప్రశాంత్. బండి ప్రభాకర్ నాయకులు కాశీరాం. శివతేజ రావు. మోత్కు రవి. రాస రవీందర్ రెడ్డి అంబేద్కర్ సంఘ సభ్యులు,యూత్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు,కొనుగోలు కేంద్రాల తనిఖీ

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

రుద్రంగి ప్రభాత వార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్‌లో ఎన్నికలు నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన వసతులను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం పరిశీలించారు. రుద్రంగిలోని హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వసతులు పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులపై ఆరా తీశారు. పీఏసీ ఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. రుద్రంగి ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతుండగా, నాణ్యత, మెనూను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, చందుర్తి ఎంపీఓ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను చందుర్తి మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారన్నారు, అలాగే చందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, నాయకులు బత్తుల కమలాకర్, సిరికొండ శ్రీనివాస్,పులి సత్యం,గొట్టే ప్రభాకర్,శంకర్, సిర్రం తిరుపతి, బత్తుల శ్రీనివాస్, పాటి జ్యోతి,నేరెళ్ల దేవయ్య, రాజేందర్, మిత్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మిగతా గ్రామాల్లో కూడా అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు.

# వీణవంక మండలంలో రెండు రోజులు మిషన్ భగీరథ నీరు బంద్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని చల్లూరు గుట్ట పైన నిర్మించిన మిషన్ భగీరథ నీటి ట్యాంక్ ద్వారా మండలములో పలు గ్రామాలకు సరఫరా జరిగే ప్రధాన పైప్ లైన్ లీకేజీ అయినందున రెండు రోజులు మరమ్మతులు జరుగనున్నందున నీటి సరఫరా నిలిపి వేయబడుతుందని హుజురాబాద్ డిఈ శనివారం తెలిపారు. అందుకని మండల ప్రజలు స్థానిక మంచి నీటిని వాడుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

# అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ఎన్నికలకు సహకరించాలి

ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో
ఓటు హక్కు వినియోగించుకోవాలి
గోదావరిఖని ఎసిపి మడత రమేష్

## రామకృష్ణాపూర్‌లో ఎన్నికల నియమావళిపై అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త:



ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగేలా ప్రతీ ఒక్కరూ పోలీసులకు సహకరించాలని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ అన్నారు. ముత్తారం మండలంలోని రామకృష్ణాపూర్‌లో ఎన్నికల నియమావళిపై గ్రామస్తులకు శనివారం అవగాహన కల్పించారు. ప్రతి ఓటరు ధైర్యంగా, ఎవరి ప్రభావం లేకుండా తన అభిమతానికి అనుగుణంగా తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, బహుమతుల రూపంలో ప్రలోభాలు తీసుకోవడం చట్టపరంగా నేరమని వివరించారు. గ్రామంలో శాంతిని భంగం చేసే ఏదైనా పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత సమాజంలో మార్పునకు దారి చూపే శక్తిగా పేర్కొంటూ, వారు అక్రమ పద్ధతులకు దూరంగా ఉండి స్వచ్ఛమైన ఎన్నికల ప్రక్రియకు సూచించారు. ఎవ్వరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకుని దాడులకు గొడవలకు పాల్పడడం చేయకూడదన్నారు. అభ్యర్థులు, మద్దతుదారులు శాంతి భద్రతలను కాపాడుతూ ఎన్నికల చట్టాలను గౌరవించాలని సూచించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు, హింసాత్మక చర్యలు, ప్రతిష్టాభంగ ప్రచారాలు చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఇతరుల మనోభావాలను దెబ్బ తీసేలా సోషల్ మీడియాలో ప్రసారం చేస్తే కేసులు నమోదు చేస్తామని, సోషల్ మీడియా ద్వారా హానికరమైన ఉద్రిక్తతలకు దారి తీసే పోస్టులు షేర్ చేసిన కూడా బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. రాత్రి వేళలో గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మంథని సిఐ బి.రాజు, ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్, గ్రామస్తులున్నారు.

# మంథని వార్త

## గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

### -చెన్నవేన లత సదానందం

మంథని ప్రభాతవార్త;



మండలంలోని ఏక్లాస్పూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ముందుకు సాగుతామని ఎక్లాస్పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చెన్నవేన లత సదానందం అన్నారు. శనివారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు కాలంలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని ముఖ్యంగా శాస్త్రులపల్ల చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా ప్రణాళికను తయారు చేసుకున్నామని అన్నారు. గతంలో గోదావరిలో గ్రామంలోని కొన్ని ప్రాంతంలో వరద నీరు రాగా బాధితులకు అండగా నిలిచి అన్ని రకాల ఆదుకున్నామని తెలిపారు. ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల్లో తమను ప్రజలు ఆదరించి ఉంగరం గుర్తు పైన ఓటు వేసి తమను ఎన్నుకోవాలని ఆమె కోరారు. రానున్న రోజుల్లో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామానికి కావలసిన నిధులు సమకూర్చుకొని గ్రామాన్ని మరింత అభివృద్ధి పథకానికి తీసుకెళ్తామని తెలిపారు. గ్రామ ప్రజలు ఆశీస్సులు తమ కుటుంబానికి ఉండాలని కోరారు.

## గెలుపు బాటలో పోగుల లావణ్య మహేందర్

మంథని రూరల్ ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మంథని మండలం బిట్టుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పోగుల లావణ్య మహేందర్ గెలుపు బాటలో దూసుకుపోతున్నారు. మంత్రి శ్రీధర్ బాబు అండ దండలతో గ్రామాభివృద్ధి జరుగుతుందని బిట్టుపల్లి గ్రామ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పోగుల లావణ్య మహేందర్ శనివారం సాయంత్రం ఇంటింటి తిరుగుతూ ఒకసారి అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధికి ఐదు సంవత్సరాలు కృషి చేస్తామని గ్రామంలో నెలకొన్న సమస్యలకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తామని అన్నారు. వారి వెంట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో అంబేద్కర్ 69వ వర్ధంతి

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను శనివారం ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని అయన అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ నిర్మూలనకు అందరూ చేయూతనందించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ శ్రీనివాస్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించాలి

ఎంఇఓ హరిప్రసాద్, రిసోర్స్ పర్సన్ అంజనీ ప్రసాద్

### మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ

ముత్తారం, ప్రభాతవార్త:



పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించాలని ఎన్నికల సిబ్బందికి ఎంఇఓ హరిప్రసాద్, రిసోర్స్ పర్సన్ అంజనీ ప్రసాద్ సూచించారు. శనివారం ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు, సిబ్బందికి వారు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఎన్నికల పోలింగ్ సమయంలో పాటించాల్సిన నియమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్, ఎన్నికల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఈశ్వరచారికి ఘనంగా నివాళులు

మంథని ప్రభాతవార్త:

బీసీ రిజర్వేషన్లను 42 శాతం వెంటనే అమలు చేయాలని ప్రాణత్యాగం చేసిన ఈశ్వరచారికి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. శనివారం పట్టణంలోని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్వర్ణకార దుకాణాలను బంద్ పాటించారు. సాయంత్రం స్వర్ణకార సంఘ భవనం నుండి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఈశ్వరచారి కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈశ్వరచారి ప్రాణత్యాగం ఊరికే పోరాదని ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు మోదంపురం విజయకుమార్, స్వర్ణకార సంఘం నాయకులు వంగల తిరుమలేష్, పూసాల బాలాజీ, సిరికొండ నాగన్న, కొమురోజు వేణు, బీసీ సంఘం నాయకులు పెండ్యాల రాంకుమార్, ప్రవీణ్, కొండపాక సత్య ప్రకాష్, రావుల చంద్రయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, లక్ష్మణ్, బండారి ప్రసాద్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## పోతారంలో ప్రచారంలో ముందున్న ఆదిత్య

మంథని రూరల్ ప్రభాతవార్త;



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని పోతారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎడ్ల ఆదిత్య ఎన్నికల ప్రచారంలో ముందున్నారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ తానను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధంగా అభివృద్ధి పథంలోకి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో తీసుకెళ్తానని తనకు అండగా ఉండాలని ఆయన గ్రామ ప్రజలు కోరారు. గ్రామంలోని అన్ని సామాజిక వర్గాలవారు ఎడ్ల ఆదిత్య కు అండగా ఉండి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎడ్ల ఆదిత్య కు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఎడ్ల సత్యనారాయణ, గ్రామ పెద్ద ఎడ్ల శ్రీనివాస్ తో పాటు అన్ని కుల సంఘాలవారు మద్దతుగా నిలిచారు. పోతారంగ్రామ సర్పంచ్ గా యువకుడైన ఆదిత్యను గెలిపించుకోవాలని గ్రామస్తులు సైతం మద్దతుగా నిలుస్తున్నారు. ఆదిత్య ఇంటింటి ప్రచారం ద్వారా నమూనా బ్యాలెట్ ను పంపిణీ చేశారు. తనకు కేటాయించిన ఉంగరం గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను అభ్యర్తించారు.

## బాబా సాహెబ్ కు ఘన నివాళి...

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగర వ్యాప్తంగా శనివారం ఘన నివాళులు అర్పించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుషులంతా ఒక్కటే అని రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ చేసిన గొప్ప ఆలోచనా విధానాలను సూర్య చంద్రులు ఉన్నంతవరకు గుర్తుంచుకోవాలన్నారు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, డిసిసి అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు తో పాటు పలువురు నేతలు ఉన్నారు.

# సాయి ఈశ్వరచారికి కొవ్వొత్తులతో నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకపోవడంతో మనస్థాప చెంది ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర్ చారి కి గొల్లపల్లి మండల కేంద్రంలో మండల,పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పోలుకల రాజగణేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో భాగంగా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఆశలు పెట్టీ అమలు చేయకపోవడంతో నే  మనస్థాప చెంది ఆత్మబలిదానం  చేసుకున్నాడని రాష్ట్ర ప్రభుత్వం ఆయన కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్లు సాధించుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బల భక్తుల కిషన్,పట్టణ ప్రధాన కార్యదర్శి దేవరకొండ కర్ణాకర్, ఉపాధ్యక్షులు లక్ష్మణ



చారి, గౌరవాధ్యక్షులు శ్రీ కోటి భూమయ్య, వెంకటస్వామి, సజ్జనపు రవి, నీలకంతం, నిరంజన్ ,మండలోజి శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు

## బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలో సామాజిక కార్యకర్త గంగధర మధుసూదన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పువ్వులు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా దళితుల బహుజనుల హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో చిర్ర దిలీప్ న్యాయవాది, జేరిపోతుల నరేష్, కోమల్ల జలంధర్,ఎనగందుల సురేష్,వేల్పుల రాజేష్, ముప్పాల మహిపాల్, గొల్లపల్లి వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛా స్వాతంత్రం అందించిన మహనీయుడు అంబేద్కర్

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్‌భవన్ అంబేద్కరిస్ట్ కు అందుబాటులోకి తీసుకువస్తా....ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్  వర్ధంతి సందర్భంగా జగిత్యాల తహసిల్ చౌరస్తా లో మహనీయుడికి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ కమిషనర్ స్పందన అంబేద్కర్ సంఘ సభ్యులు,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలు, ప్రజా భద్రతలలో హోం గార్డుల పాత్ర ముఖ్యం

హోంగార్డ్‌ల పని తీరు మరింత ప్రశంసనీయం

రామగుండం సిపి అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:





శాంతి భద్రతలు, ప్రజా భద్రతలలో హోం గార్డుల పాత్ర ముఖ్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. 63వ హోంగార్డు రైసింగ్ డే వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్‌లోని హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో హోంగార్డ్  సిబ్బంది పరేడ్‌ను శనివారం నిర్వహించారు. ఈ పరేడ్‌కి కమాండర్‌గా హోంగార్డ్ ఆర్ఐ పెద్దన్న వ్యవహరించారు. పరేడ్‌కి సిపి అంబర్ కిషోర్ ముఖ్య అతిథులుగా హాజరై గౌరవ వందనం స్వీకరించి, తరువాత సిబ్బంది ప్రదర్శనని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ హోంగార్డుల పనితీరు బాగుందని, విధి నిర్వహణలో హోంగార్డుల త్యాగం, బలిదానాలు మరువలేనివని, ప్రశంసనీయమని కొనియాడారు. శాంతిభద్రతలు, ట్రాఫిక్, క్రైమ్ నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో అత్యుత్తమ పని తీరును కనబరుస్తూ అత్యవసర పరిస్థితుల్లో హోం గార్డులు చూపే అంకితభావం ప్రశంసనీయం అన్నారు. జిల్లా హోం గార్డ్ సిబ్బంది ప్రతి డ్యూటీని బాధ్యతగా నిర్వహించే వారి క్రమశిక్షణ, సేవా స్ఫూర్తి పోలీస్ శాఖకు గర్వకారణం అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హోంగార్డులకు ప్రశంస పత్రాలను అందజేశారు. కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో సిపి పోలీస్ అధికారులతో కలిసి కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి నాగేంద్ర గౌడ్, ఎఆర్ ఎసిపి ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ భీమేష్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, శేఖర్, మల్లేశం, సంపత్, ఆర్ఎస్ఐలు, హోంగార్డ్ సిబ్బంది, ఎఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ముగిసిన సర్పంచ్ నామినేషన్ల ఉపసంహరణ

పోటీలో మిగిలిన 46 మంది సర్పంచ్ అభ్యర్థులు..

**బీర్ పూర్ ప్రభాత వార్త** .జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం గ్రామ పంచాయతీ లో 16 గ్రామాలలో ఎన్నికల నామినేషన్ ల ఉపసంహరణ అనంతరం సర్పంచ్ పోటీ కి ఉన్న నామినేషన్ లలో 56  కి గాను 10 మంది ఉపసంహరణ చేసుకోగా 46 మంది అభ్యర్థులు పోటీ లో ఉన్నారు.వార్డు సభ్యులు దాఖాలు అయిన 275 నామినేషన్ లలో  21 వార్డు లకు ఒకటే నామినేషన్ వచ్చినందున ఏకగ్రీవం అయినవి.  7 గురు నామినేషన్ ఉపసంహారణ చేసుకొన్నారు. మిగతా 115 వార్డు లకు 247మంది పోటీ లో ఉన్నారు.మండలంలో సర్పంచ్ పదవి కి బీర్పూర్ లో 6, నరసింహులపల్లి 2, ఇంద్రనగర్ 2, తాళ్ల ధర్మారం 2,చిత్ర వేణు గూడెం 2, కమనూరు 2,రేకుల పెల్లి 3, కొల్వాయి 6, చిన్న కొలువై 2, కోమన్ పెల్లి 2,కందన కుంట 2,తుంగూరు 4, మంగేళ 2, చర్ల పెల్లి  3, రంగసాగర్ 2, కండ్ల పెల్లి 4, నామినేషన్ తుది జాబితాలో మిగిలినట్టు ఎంపీడీవో భీమేష్ తెలిపారు.

# ధర్మపురి వార్త

## సరిహద్దు దాటే ప్రతి వాహనాన్ని పరిశీలించాలి

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త



సర్పంచ్ ఎన్నికలు ముగిసేవరకు అప్రమత్తంగా ఉండాలని, సరిహద్దు దాటే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్థానిక పోలీస్ అధికారులు,సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని రాయపట్నం వద్ద గల పోలీస్ చెక్ పోస్టను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అనుమతి లేని డబ్బు,విలువైన వస్తువుల అక్రమ రవాణాను అరికట్టాలని, ఎన్నికలలో అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే క్షుణ్ణంగా విచారించాలని ఆదేశించారు. ఆయన వెంట ధర్మపురి , బుగ్గారం, వెల్గటూర్ ఎస్సై లు మహేష్, సతీష్ ,ఉదయ్ కుమార్,పోలీస్ సిబ్బంది  ఉన్నారు.

## నృసింహాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి,ప్రభాతవార్త



మార్గశిర మాసం శనివారం సందర్భంగా ధర్మపురి లక్ష్మీ     ్మనరసింహస్వామి దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం తో పాటు లక్ష్మీ     ్మ నరసింహా స్వామి దేవాలయాన్ని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు దేవాలయంలో భక్తుల రద్దీ కనిపించింది.

## విద్యుత్ షాక్‌తో మేక మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మేతమేయడానికి వెల్లిన మేక విద్యుత్ నియంత్రిక వద్ద ఉన్న కంచెకు విద్యుత్ సరఫరా కావటంతో షాక్ తగిలి మేక మృతి చెందింది. మండలంలోని గంగదేవిపల్లి గ్రామానికి చెందిన కోలకాని రవి మేకలను మేపుకుంటూ జీవనం సాగిస్తుంటారు. శనివారం మేకలను మేత మెపటానికి తీసుకువెళ్లగా విద్యుత్ నియంత్రిక చుట్టూ ఏర్పాటుచేసిన ఇనుపకంచకు విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ షాక్ గురై మేక మృతి చెందినట్లు బాధితులు పేర్కొన్నాడు దాని విలువ సుమారు 20వేల వరకు ఉంటుందని ఆర్థిక సాయం చేసి ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.



# శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డ్ సేవలు వెలకట్టలేనివి

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో-ప్రభాతవార్త:**

జిల్లాలో ఘనంగా హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవం పరేడ్63వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయం నందు హోంగార్డ్ ఆఫీసర్స్ పరేడ్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించి హోంగార్డ్ ఆఫీసర్స్ నిర్వహించిన పరేడ్ న తిలకించారు. హోంగార్డు ఆఫీసర్స్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. హోం గార్డ్స్ వ్యవస్థ నేడు దేశవ్యాప్తంగా పోలీసు విభాగానికి ఒక బలమైన సహాయక శక్తిగా ఎదిగి,"నిస్వార్థ సేవ" అనే నినాదంతో ప్రజాసేవలో ముందుండి పనిచేస్తోందని అన్నారు.ట్రాఫిక్ నిర్వహణ, ఉత్సవాలు, ఎన్నికల బందోబస్తు, నైట్ పెట్రోలింగ్, నేరాల నిరోధం వంటి ఏ పనిలోనైనా హోం గార్డ్స్ నిబద్ధతతో పనిచేస్తూ ప్రజల భద్రత కోసం తమ సేవలను అందిస్తున్నారని ఎస్పీ గారు అభినందించారు. ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ విధుల్లో నిజాయితీగా పనిచేస్తున్నందుకు ఎస్పీ ప్రశంసలు తెలిపారు.జగిత్యాల జిల్లా హోం గార్డ్స్ లా అండ్ ఆర్డర్, విఐపీ డ్యూటీలు, విపత్తు నిర్వహణ, కమ్యూనిటీ ప్రోగ్రామ్‌లలో విశేష పాత్ర



పోషిస్తున్నట్లు పేర్కొన్నారు. హోం గార్డుల సంక్షేమం, శిక్షణ, నైపుణ్యాభివృద్ధికి పోలీస్ శాఖ పూర్తి సహకారం కొనసాగిస్తూ, మెరుగైన పని వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**కళాబృందం లో హోం గార్డ్స్ సేవలు ప్రత్యేకం**

సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, రోడ్డు ప్రమాదాలు, మూఢ నమ్మకాలు వంటి సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడంలో కళాబృందం చేస్తున్న సేవలు ప్రశంసనీయమని చెప్పారు. అంతేకాకుండా, షీ టీమ్స్‌తో కలిసి పాఠశాలలు, కళాశాలల్లో బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు.

# చెక్ పోస్ట్, పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిపి

**⦿పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త**



పంచాయతీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల లలో భాగంగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబ్బపల్లి వద్ద వాహన తనిఖీలు చేపడుతున్న స్టాటిక్ సర్వేలేయన్స్ చెక్ పోస్ట్ ను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. వాహన తనిఖీల వివరాల రిజిస్టర్ ను సీపీ తనిఖీ చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను అక్రమ రవాణాకు ప్రయత్నించే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి,అట్టి వాహనాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. సిబ్బంది వాహనాలను తనిఖీ సమయంలో తగిన జాగ్రత్త లు రేడియయం జాకెట్స్ వేసుకోవాలని, లైట్స్ అందుబాటులో ఉంచుకోవాలని స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని, ఎప్పుడు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. గర్రెపల్లి మేజర్ గ్రామ పంచాయతీ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమీషనర్ సందర్శించారు. ముందస్తు సమాచారాల్ని సేకరించి ఏలాంటి సంఘటనలు ప్రచారం సమయంలో, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున, ఫలితాలు వెల్లడించిన తరువాత ఎలాంటి అవాంఛినిఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులపై, ట్రబుల్ మాంగర్స్ పై పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. సిపి వెంట సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ ఐ చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు

# కారుణ్య నియామకాలు రద్దుకు కాంగ్రెస్ కుట్ర

**◆మాజీ మంత్రి, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్**

**◆సింగరేణి మెడికల్ బోర్డు తీరుపై టీబీజీకేఎస్ నిరసన దీక్ష**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

సింగరేణి కార్మికుల హక్కులను హరించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ మంత్రి, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ తీవ్రంగా మండిపడ్డారు. రామగుండం ( 1) జీఎం ఆఫీస్ ముందు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకరోజు నిరసన దీక్షలో ఆయన పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలిపారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కారుణ్య నియామకాలు నిలిపివేసి, కార్మికులను అన్యాయానికి గురి చేస్తోందని ఆరోపించారు.గత 9 నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం, మొక్కుబడిగా రెండు బోర్డులు పెట్టి న్యాయం చేయకుండా కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించారు.గుండె జబ్బులు, పెరాల్సిస్, మూత్రపిండ వ్యాధులతో బాధపడుతున్న కార్మికులను ఫిట్‌గా చూపించడం దుర్మార్గమని అన్నారు.కేసీఆర్ పాలనలో అడగకుండానే కార్మికులకు హక్కులు కల్పించారని, కానీ కాంగ్రెస్ సర్కార్ అన్యాయం చేస్తోందని వ్యాఖ్యానించారు.2023-24లో సింగరేణి వాస్తవ లాభాల్లో కేవలం 16 శాతం వాటా ఇచ్చి, రూ.2289 కోట్లు అభివృద్ధి పేరిట పక్కన పెట్టిందని ఆరోపించారు. కార్మికుల అలవెన్స్‌లపై ఆదాయపు పన్నును యాజమా



న్యమే భరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ.. సింగరేణిలో మెడికల్ బోర్డును పునరుద్ధరించి నెలకు రెండు బోర్డులు నిర్వహించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధుకర్, వ్యాళ్ళ హరీష్ రెడ్డి, ఇతర నాయకులు కౌశిక్ హరి, సురెంధర్ రెడ్డి, కాపు కృష్ణ, మాధాను రాంమూర్తి, నూనె కొమురయ్య, పర్లపెల్లి రవి, వద్దెపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున టీబీజీకేఎస్ శ్రేణులు, వివిధ ఏరియాల నుండి సింగరేణి కార్మికులు హాజరయ్యారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**మానకొండూర్,ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మానకొండూరు మండల కేంద్రంలోని చెరువు కట్ట వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ పాల్గొని పూలవ



ాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లా డుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అనే ఆయుధాన్ని కల్పించారన్నారు. ప్రపంచంలోనే గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో.. మండల నాయకులు ప్రేమ్ కుమార్, పిట్టల మధు, నడిగోట్టు క్రాంతి, ఎండి తాజుద్దీన్, జేరిపోతుల సునీల్, పిండి సందీప్, అంజయ్య దళిత నాయకులు పాల్గొన్నారు.

**సర్పంచ్ పదవి ముందు**

# ఆస్తులు బలాదూర్..

**భూములు అమ్ముకొని బరిలో నిలిచిన అభ్యర్థులు**

**మంథని ప్రభాతవార్త;**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గ్రామ సర్పంచ్ గా గెలవాలని పట్టుదలతో తమకున్న విలువైన భూములను సైతం అమ్ముకొని ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. మంథని మండలంలోని పలు గ్రామాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ నాటికే తమ విలువైన వ్యవసాయ భూములను అమ్ముకునీ ఎన్నికల రంగంలోకి దిగారు. ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో గెలవాలననే ఆశయంతో వారు తమ భూములను సైతం అమ్ముకొని పోటీలో నిలిచారు. అయ్యో పాపం భూములను అమ్ముకొని పోటీలో ఉన్నారు కదా అనే సానుభూతితో ప్రజలు ఓటు వేసి గెలిపిస్తారని వారు భావిస్తున్నారు. మండలంలోని 35 గ్రామపంచాయతీ లలో దాదాపు సగం గ్రామాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ భూములను, ఆస్తులు అమ్ముకొని మరి పోటీ చేస్తున్నారు. సర్పంచుగా గెలవడానికి ఆస్తులు అమ్ముకొని బరిలో నిలవడం ఈ ప్రాంతంలో చర్చనీయాంశమైంది. ఇది ఇలా ఉండగా ఓటర్ మహాశయులు ఆస్తులను అమ్ముకొని బరిలో నిలిచిన వారిని గెలిపిస్తారో లేదో వేచి చూడాలి.

**పంచాయతీ ఎన్నికలకు**

# పోలీసుల పటిష్ఠ ఏర్పాట్లు

**అసిఫ్ నగర్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ**

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**




కరీంనగర్ జిల్లాలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ముఖ్యంగా తొలి విడత పోలింగ్ జరగనున్న ప్రాంతాలపై జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా ప్రజలు ఎలాంటి భయం, ప్రలోభాలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా విశ్వాసం కల్పించేందుకు జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్, ఇతర ఉన్నతాధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. మొదటి విడతలో ఎన్నికలు జరగనున్న చొప్పదండి, రామడుగు, గంగాధర, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు సీపీ , పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు.

**అసిఫ్‌నగర్‌లో ఫ్లాగ్ మార్చ్..**

ఈ పర్యవేక్షణలో భాగంగా, కొత్తపల్లిలోని అసిఫ్ నగర్‌లో పోలీసులు భారీ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలతో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోను కాకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు అవగాహన కల్పించారు. ఎన్నికల నియమావళి గురించి ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు. నిబంధనల ఉల్లంఘనలను సహించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ అంతటా శాంతిభద్రతలు పటిష్టంగా ఉండేలా పోలీసులు అహర్నిశలు పనిచేస్తున్నారని, ప్రజలు సహకరించాలని కోరారు.ఈ ఫ్లాగ్ మార్చ్ అవగాహన కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, కొత్తపల్లి ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సైలు సాంబమూర్తి, సంజీవ్ లతో పాటు క్విక్ రియాక్షన్ టీం సిబ్బంది, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.